శ్రీరస్తు

[illegible]

త్యాగరాజయోగవైభవమ్.

ఇది

తెలుగు శబ్దపదీపిక, ఆయుర్భాగ్యవర్ధని, "కాంతం భూషణమ్"
గ్రంథకర్తయును పిఠాపుర సంస్థాన [illegible]

పెద్దాడ చిట్టిరామయ్యగారిచే

విరచితము.


మొదటికూర్పు 1000 ప్రతులు.

లేఖకప్రమాద జనిత దోషములు లేకుండ
బ్రహ్మశ్రీ కాశీనాథుని వీరమల్లయ్య
గారిచే సంస్కరింపఁబడెను.

[illegible] ముద్రాక్షరశాల
వేలూరు

1912.

వెల రు 0-3-0 లు.



త్యాగరాజయోగవైభవమ్

ఇది

తెలుగు ఇంగ్లీషు డిక్షనరీ, ఆయుర్భాగ్యవర్ధని, "శాంతం భూషణమ్"
గ్రంథకర్తయగు పిఠాపుర సంస్థాన పెన్షనర్

పెద్దాడ చిట్టిరామయ్యగారిచే

విరచితము.

లేఖకప్రమాద జనిత దోషములు లేకుండ

బ్రహ్మశ్రీ కాశీనాథుని వీరమల్లయ్య

గారిచే సంస్కరింపఁబడి

ఏలూరు

మంజువాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియెను.

Laborare est orare "Work is Worship" (పనిపూజ)

Thomos Carlyle.

"పూజాతేవిషయోపభోగరచనా" అప్పయ దీక్షితులవారు.

దీనివెల రు 0–3–0. (అణాలుమూడు)

1912.



Printed at Manjuv· ·: Press, ELLORE.
And
Published by P. Chittiramayya Garu.



పీ ఠి క.

"త్యాగరాజయోగవైభవ" మను నీగ్రంథము సుమారు సంవత్సరము క్రిందటనే సంకల్పింపఁబడి 'శ్రేయాంసి బహువిఘ్నాని' అను వాక్యప్రకారము నిల్చిపోయెను. ఇది మున్ముందు లోకవ్యవహార త్యాగవిషయము చర్చింపఁబడి విరచిత మగుచుండఁగ నా మేనమామయును మిత్రులును గురుపుత్రులునగు బ్రహ్మశ్రీ బుడ్డిరాజు కృష్ణబ్రహ్మముగారు నాకు గురుకటాక్ష లబ్ధమయిన పరతత్వజ్ఞానమార్గమును విపుల మొందించుచున్నవారు గావున నాలిఖితసంపుటమును పరిశీలించివిని, సాక్షాత్త్యాగముం గూడ దీనిం జేర్పు మని ఉపదేశించిరి. ఇది పరమార్థ విషయికము గాన వారి యనుగ్రహముచే నీఁబడిన సలహాను శిరసావహించి పలయు గ్రంథశోధన చేయనారంభించితిని. సాక్షాత్త్యాగమని సూచించి సన్యాసముచే నిది వాక్సృష్టికి త్యాగశీలులలో నుత్తమోత్తమమై త్యాగరాజమైనది. గ్రంథశోధనయెుగాక రెండు మూఁడు పర్యాయము లీవిషయము చర్చించఁగ త్యాగరాజయోగ వైభవమునఁగా తేలినది. ఉపనిషత్తులో నిర్వాకమగు ప్రణవపరివాహరూపకముగసాగి మంత్రశాస్త్ర వేదాంతశాస్త్రములను, సంగీత సాహిత్యములను నిధియగు కీర్తిశేషులయిన బ్రహ్మశ్రీ దీక్షితులవారు రచించిన యొక కృతియందు ప్రకటితమగు "త్యాగరాజయోగవైభవము" తో నైక్యమయినది. అయితే దీక్షితులవారీవిషయమునె ప్రశంసించుకొని ఈవైభవమును—(1) సదాశివమ్. (2) శక్త్యాది సకలతత్వస్వరూపప్రకాశమ్. అను విశేషణములతో వర్ణించిరి.

ఇది సామరస్యముతో విచారించుట కష్టమనితోఁచి విజయనగరము, చెన్నపట్టణ మొదలగుస్థలములపండితుల సహాయముకోరి అచ్చటిపరిచయులకును స్నేహితులకును బంధువులకును వ్రాసితిని. ఏమోకాని వారిసహాయము కొరకలేదు.

తుదకు బ్ర॥ కృష్ణబ్రహ్మముగారి సహాయముచేతను, గ్రంథశోధనల చేతను నాకు స్ఫురించిన శోధనలవలనను పైసమస్యను (Problem) సాధించగలిగితిని. శ్రీవారు యిచ్చిన సలహాను దానికింగావలయు ప్రమాణములను (Authority from an Upanishat) కనుపరచినందుకును వారికిం గృతజ్ఞతావందనము లొనర్చుచున్నాఁడను. గ్రంథరచన సమాప్తమయిన వెనుక వారిచ్చిన అభిప్రాయమును విజయ మంజువాణీ ముద్రాక్షరశాల మానేజరు బ్రహ్మశ్రీ కాశినాథుని వీరమల్లయ్యకవిగారిచ్చిన యభిప్రాయమును ఈపుస్తకమునఁ బ్రకటించుచున్నాను. గుణగ్రహణ పారీణులగు మాచదువరులు దీని యందలి దోషములను త్యజించి గుణములను గ్రహింతురుగాక.

ఆ 1918 సం॥రం
డిశెంబరునెల.

ఇట్లు బుధజనవిధేయుఁడు,
పెద్దాడ చిట్టిరామయ్య.

అభిప్రాయములు.

బ్రహ్మశ్రీ. బుద్ధిరాజు కృష్ణబ్రహ్మము గారిట్లు వ్రాసిరి.

"త్యాగరాజయోగ వైభవ" మను నీ నవీనగ్రంథము నా మేనల్లుఁడు వి|| పెద్దాడ చిట్టిరామయ్యచే రచింపఁబడినది. నేను బహుశ్రద్ధగా జదివితిని.

1 పదము, పదార్థము, పదార్థతత్త్వము నను త్రివిధార్థములు లక్ష్య లక్షణ సమన్వితముగ వివరింపఁ బడినది.

2 పూర్వభాగమున స్థూలత్యాగము వివిధకీర్తులచే విశదముగను పూర్ణముగను పండిత పామరాహ్లాదకరముగ నుండును.

3 కాని యుత్తరభాగమున వివరింపబడిన సూక్ష్మత్యాగరాజయోగ వైభవములి ప్యతురజ్ఞానులకు నగోచరము. అతురతత్త్వజ్ఞానులకు మాత్రము పూర్ణానందకరము.

బుద్ధిరాజు కృష్ణబ్రహ్మము.



బ్రహ్మశ్రీ. కాశినాధుని వీరమల్లయ్య కవిగారిట్లు ప్రకటించిరి.

అయ్యా!

తే. గీ. ప్రజల కుపయోగమగు త్యాగరాజవైభ
వంబు సాంగంబుగాఁ జూచి ప్రమద మొంది
నాఁడ సులభశైలిని వ్రాసినారు గాన
నఖిలజనపాఠకంబగు నవని సతము.

తే. గీ. త్యాగ మను మూఁడు వర్ణంబులందుఁ గలుగు
నట్టి శాస్త్రాంతరార్థంబు లరసి విపుల
ముగను వ్రాసితి రుపమేయములను గూర్చి
యశము గలుగుత మీకు చంద్రార్కముగను.

ఏలూరు, 9-12-12.

కే. వీరమల్లయ్య,
ప్రొప్రయిటర్, ఆంధ్రగ్రంథాలయము.

శ్రీరస్తు.

నవరత్నగ్రంథమాల రెండవది.

పూర్వభాగము-మూలత్యాగము.



త్యాగము- త్యజ ధాతువునుండి పుట్టినది. త్యాజ్యము-త్యజించు- త్యజము, పరిత్యము- త్యాగి- త్యాగరాజు- త్యాగయ్య మొదలగు పదములు త్యజధాతూత్పన్నములు. (Derivatives).

త్యాగమనగ నిఘంటువులో - అనగ త్యజించుట=విసర్జించుట=వర్జించుట. ఈ శుభాశుభములు రెండునైనను నాలుగైదుగడియల సమయము. త్యాజ్యములేక వర్జ్యమందుము. ఇది సంఘటించునప్పుడు శుభకర్మలను త్యజించుదుము.

శ్లో॥ ఆశాపాశనిబద్ధ త్రైలోక్యే కర్మణాబహు చింతయా।
ఆయుఃక్షీణంనజానాతి ప్రస్త్యాజ్యా జాగ్రత జాగ్రత॥

లోకులాశాపాశముచేత బద్ధులయి చింతాక్రాంతమును కర్మచేత మృత్యువాసన్నమగుట నెఱుంగరు. కాబట్టి మెలకువగ నుండుమని తాత్పర్యము. కాబట్టి యాశాబద్ధుడు గుడవు (పూర్వికపుణ్య) మైన వదలలేడు. ఇట్టి పేరాశాబద్ధులను లోభులందుము. తనసంపాద్యములో చిన్నకాసైనను వదలకుండినపుడు లోభివాడనగలాడు ప్రాణములనైన నువదలునుగాని ధనసొత్తును విడువంజాలడు. లోభులలో పరమలోభులు గొందఱు స్వార్జితరజత సువర్ణనాణెములను కడిగిన నీరుం దాగివి ప్రాణములు విడిచిన కథలను వినుచున్నాము. ఇందుకుపద్యము.

ఆ. వె. లోభివానిఁజంప లోకంబులోపల
మందుగలదు వేరె మతముగలదు

పైకమడిగినంత భగ్గున పడిచచ్చు
విశ్వదాభిరామ వినురవేమ. (వేమనశతకము)

దీనింబట్టి వదలలేనిగుణము లోభివానిగుణము లౌభ్యము, నీచగుణమనియు, త్యజించుగుణము త్యాగమనునది దాతయొక్క గుణము ఉచ్చగుణమనియుం జెప్పవలెను. మనకు నన్ని పదార్థములనిచ్చు పశువులు, పాషాణములు, వృక్షములు, పూజనీయములగును. ఇందుకు లక్షణము. "శ్లో॥ త్యాగమేవ గుణశ్లాఘ్యః కిమన్యైర్గుణరాశిభిః త్యాగాజ్జగతి పూజ్యంతే। పశుపాషాణ పాదపాః" అర్థము. త్యాగము మెచ్చుకొనదగిన గుణము. అన్యగుణము లెన్నియైనను నదిలేక ప్రయోజనములుకావు. పశువులు, రాళ్ళు, చెట్లు, నెల్లకోరికల నీడేర్చును. కాబట్టి వానిని గౌరవింతుము.

త్యాగమునకు దాతృత్వము, త్యాగికి దాతయనునవి ప్రతి పదములు. కాబట్టి దాతృత్వమునకు లౌభ్యము. దాతకు "లోభి" యనునవి వ్యతిరేక నామముల (**Contraries**) నంబడును. ఇందువలనే "దాతృత్వము" ను మహోన్నతగుణము పూర్వజన్మ పుణ్యావశముననో లేక తల్లిదండ్రుల తపః ఫలముననో, సహజముగ బుట్టవలసిన గుణమనియు, నేర్చుకొనునది కాదనియు మహా పురుష లక్షణమనియు, ప్రియవక్తృత్వము 'ధీరత్వము' ఉచితజ్ఞతయను గుణములుంగూడ సహజగుణంబులనియు నీతిశోవిదులందురు. ఇందుకులక్షణము.—

శ్లో॥ దాతృత్వం, ప్రియవక్తృత్వం, ధీరత్వముచితజ్ఞతా।
అభ్యాసేననలభ్యంతి చత్వారస్సహజాగుణాః॥

ఈ క్రిందివర్ణనవలన నీ త్యాగమను గుణముయొక్క మహిమాతిశయము ప్రకాశింపుచుండును. సుగుణమగు త్యాగముయొక్క ఉత్కృష్టత వర్ణించునప్పుడే దుర్గుణమగు లౌభ్యముయొక్క నికృష్టతగూడ సూచింపబడుచునే యుండును.

II త్యాగమరీతులు.

స్థూలత్యాగమని, సూక్ష్మత్యాగమని, త్యాగరీతులు రెండు అన్నోదకాదులనిచ్చుట తదర్థమై ధనము ధాన్యము తండులాదుల నిచ్చుట లోకోపకారార్థమై ధర్మకార్యముల నొనరించుట అర్థికోరినదానినిచ్చుట. స్థూలత్యాగమనబడును.

స్థూలత్యాగము.

ఇది 1 అధమము, 2 మధ్యమము, 3 ఉత్తమమని ముత్తెరంగులు.

1 ఎట్టిది:—లోకులచేత మెప్పుఁగొనుటకై పొరుగు వానివలె దానును కీర్తివడయుదునని చేయు త్యాగము అధమము. ఈత్యాగి

క. నిరుపేదల రక్షింపఁడు
సరసుఁడు నెర దాలగాని సంపన్నులదా
భరియించు వాఁడు దాతను
మెరమెచ్చుల దాత యనుచు మేదిని వేమా.

అని చెప్పబడిన రీతిని 'మెరమెచ్చులదాత' అని వేమన చెప్పెను. ఇతఁడు తన స్వలాభమును కోరి యాశ్రయించిన గర్భ దరిద్రులను సన్మానించుట నిరుపేదల రక్షించుట సంపన్నులను భరియింపకుండుట అన్నమునకు గతిలేని కన్నఁబు పెట్టకుండుట యకృత్యముల ని గ్రహింప జాలఁడు. ఎట్టిదియో యొక స్వప్రయోజన మపేక్షించిగాని, లోకవిఖ్యాతినొందవలయుననిగాని, కొన్ని విషయములను ధర్మకార్యములను జేయును. పేరునకు ధర్మసత్రము, దేవళము, వనము, తటాకము, అని వాటిని స్వలాభములకుం గూడ నుపయోగించును. ద్వీపాంతరవాసులగు నన్యదేశస్థులకై నూతులు, సత్రములు, మొదలగు పనుల నేర్పరచును.

2 స్వార్థ పరిత్యాగముతోను, స్వార్థపరత్వముతోను చేయు త్యాగము స్థూల త్యాగములో మధ్యరకము. ఈమధ్యరకత్యాగి ఉత్తమాధమములకు మధ్యగతిలోనుండును. గనుక మధ్యత్యాగి. మొదటి వానికంటె నధికుఁడు.

3 తన జీవయాత్రార్థమై వినియోగపడు కాలము గాక తదితర కాలమంతయుః 'పరోపకారార్థమిదంశరీరం' 'పరోపకారాయ సతాం ప్రవృత్తిః.' అన్నట్లు లోకోపకారార్థమై దనయావచ్ఛక్తియు నుపయోగింపవలెను. ఇట్టి వినియోగము భగవదర్పితమని యనుభవము వలననే గ్రహింపుచుఁ దీక్షణమగు స్వార్థపరిత్యాగముతోనగ త్యాగఫలాపేక్షితుఁడుగాక తనసర్వస్వమును, స్వకళత్రమును, స్వప్రాణమును, స్వశక్తులను, స్వజీవితకాలమునిచ్చివేయుట యుత్తమత్యాగము. ఇట్టిది సాత్త్విక త్యాగము. దృష్టాంతములు.

మహోదారులగు నుత్తమత్యాగులకథలు.

I:—నేటికిరమారమి 400 సం॥ ల క్రిందట క్రీ॥శ॥ 1508 సం॥ న ఆనెగొంది యను హిందూసంస్థానమున శ్రీకృష్ణదేవరాయలను మహారాజు పాలింపుచుండెను. వినుకొండసంస్థానప్రభువు గోనబుద్ధారెడ్డియొద్ద మంత్రియగు త్రాగరు చీటి భాస్కరుని త్యాగకీర్తిని యౌర్వ్యశేకరయొక భట్టుకవి వినంబి యిటీగి శేవలిసించుకొనిరమ్మనెను. ఆ విప్రుని మిమ్మనియడుగ నతడట్లు ప్రాణదానముం జేసెను. అప్పుడు గొప్పకొల్ల సభామధ్యంబున గూర్చున్న యాభట్టు కవిభీకరాకారముగ కత్తితో పొడవనది కృత్రిమఖడ్గంబగుటచే ప్రాణము పోమి మిక్కిలి యాదాత విచారమునొంది మతియొకసారి కత్తిబొడువుమన రెండవపూరి బొడుచుటకు రాజునాజ్ఞ లేకుండుటచే బొడవనెను. ఇట్లు ప్రాణము తెగించి త్రికరణశుద్ధిగ దానముసంగిన యాప్రాణదాతం జూచి యాభట్టుకవి రచించిన పద్యము.

సీ. ఫణిరాజు తన శిరోమణులర్థికిచ్చునో, యనివిష్ణుక్రిందట నణగియుండె
తనలోనిమణులనే తరినిచ్చునోయని, వనధిసంతతమును వణకుచుండె
సురధరాధరము నెవ్వరికిచ్చునోయని, ధరణీయగ్గిరి చుట్టు దిరుగుచుండె
కైలాసకుధర మేకవికిచ్చునోయని, యుగ్రుడెక్కడకానీయకుండబూనె

గీ. నారనీదాన విఖ్యాతి యఖిల దిశల
మించివిలసిల్లె నీకీర్తి నెంచ దరమె
తల్లి యేవేళ గనియెనో తండ్రినిన్ను
ప్రణుతసగధైర్య రాయని భాస్కరార్య.

II ఇంతటితో నామంత్రి యాదాక్ష్యమునకు నోర్వంజాలక రాజు భాస్కరమంత్రియొక్క భార్యనుగూడని యిద్దరు బ్రాహ్మణులనంపెను. ఆప్రకారముగ వారు వినుకొండకుంబోయి లేదనకిచ్చుదాత వనెడు ఖ్యాతిగాంచితివిగాననీ రెండవభార్యకు నేను వివాహితుంగాగాన నాయుస్వలాభంబుతో యామెనిమ్మని వారిలో బ్రహ్మచారి యడిగెను. అటులా మంత్రియొసంగి యారేయి కేళికాగృహంబున వారలనుంచ వెంచి పతివ్రతాశిరోమణియగు నామెమనస్సు దిట్టపరచి విప్రునిండదండు మందిరములోనికి నాసతీమణింబంప బ్రాహ్మణుండామెకు నెదురేగి తల్లీ నీవు జగదేక పతివ్రతవు నేనునీపుత్రుండనని పొగడుచుంజెప్పెనశ్లోకము.

శ్లో॥ కృతేయుగేబలిర్దాతా! త్రేతాయాంరఘునందనః।
ద్వాపరేసూర్యపుత్రశ్చ। కలౌరాయనభాస్కరః॥

(ద్వాత్రింశన్మంత్రులచరిత్రము.)

III భాస్కరునిమామయగు వేదమయాజిబెల్లము కొండ దుర్గాధీశునియొద్దనౌ కరిముఖ్యుడై యుండెను. ఈమంత్రి వైకృతియొకచో ధనమార్జింపఁగోరి మగనాటి రామ భద్రరాజను భట్టుకవి యాగ్రామమునకుం బోవ సాయంకాలమగుటచేత మరునాటియు దయమున మంత్రిదర్శనం బ్రొనర్ప నిశ్చయించి తన పరిచారకులతో గ్రామాంతంబున నున్న శివమందిర [illegible] లయమున నిద్రించెను. ఆనడిరాత్రి యొకస్వప్నంబు వానికఁగనిపించెను. [illegible] భట్టుకవికి మరణము సంభవించెనని మిగుల దుఃఖించు చు [illegible] "నాదైవతమునఁ బ్రత్యక్షించి స్వామి లోకంబు నకుఁ [illegible] మరణాం [illegible] నాశ్రయించి సంపదలం [illegible] యిచ్చుటకే తెంచి [illegible] మరణం బతిను [illegible] యిచ్చుటకే తెంచి [illegible] యుపస్థితంబై [illegible] నేమనుం బరలోకంబున కేగి [illegible] చరణ [illegible] దానము [illegible] త్రేతం దనిలించుకొన [illegible] ధైర్య సాహసానుగ్రహ పరోపకారాది గుణముల క [illegible] ప్రసన్నుండయి యోమంత్రివర్యా నీవి ట్టిదారుణకృత్యం [illegible] కాలంబు సమకూడెనట్టిపనికి నీవి కతినకార్యం [illegible] సంవత్సరములాయువుకల దిప్పుడేల ఈపనియవ లంబించెదవనిన నాస్వామిని స్తుతియించి దేవా! నీవు నాయందనుగ్రహించి నాయా యువులో సగమీతనికిచ్చి రక్షింపుమని [illegible] కారుణ్యంబునకుమె చ్చి [illegible] సజీవితుం జేసి యారోగ్యంబు నేయుమూర్తి యంతర్హితుండయ్యె నాకవిని ద్రించి [illegible] దిగ్గునలేచి చాలవ్యాకులుం [illegible] యావలావలం జూచుచుండె నతని పరిచా రకులా వేదమయాజియొక్క వృత్తాంతంబు విన్నవించిన భట్టువిని యద్భుతచిత్తుండై [illegible] స్తుతియించినపద్యము.

ఉ. మీదివెలుంగుపూర్ణ శశిమేని కళంకము గప్పఁగ్రిందట
రోదుచున్న శేషఫణి రోచులఁగప్ప సుధాపయోధిలో

నీదాసు కృష్ణకప్పు పరమేశ్వరుకంఠము గప్పుకప్పి మా
సేదమయాజికీర్తి విలసిల్లెనుదిక్కులు పిక్కటిల్లుచున్."

(ముప్పదియిద్దరు మంత్రులచరిత్రము.)

IV పరశుకావతారమని చెప్పఁబడుభక్తుడు కబీరదాసు తన న్యాయార్జితవిత్తముతోఁ దనకుఁగల కొలఁదినతిథి యభ్యాగతులకు నన్నదానము చేయుచుండెను. ఇట్లుండ నొకనాఁడు కాశీయాత్రార్థులగు ననేకసాధువులు మార్గాయాసమున నతనియింటికి నన్నాతురులై రాఁగా తగుసామగ్రి సంపాదనకై మూల్యములేకుంటచే భార్యయగుసుందరాదేవిని దాకట్టపెట్టి యాయతిథులం బరితృప్తులంజేసెను. (భక్తవిజయము.)

V పూర్వము కాశీపట్టణమున శ్రీమంతుఁడను మహారాష్ట్రప్రభువు నివసించెను. కృష్ణాజిల్లా యమరావతి ప్రభుండగు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుండను సామంతరాజు గంగాస్నానమునకయి కాశికిం బోయి యొకానొకదినమందుఁగారణాంతరమున నీనాయుఁడుశ్రీమంతునియాజ్ఞచేతఁ గారాగృహనివాసముగాంచెను. ఎట్టకేలకువిమోచితుఁడై యా శ్రీమంతుదర్శనము జేసినపుడు "అన్నదాతయగు బందా పరదేశ రాజు మంత్రి నివసించుగ్రామ సమీపమునుండు పల్లెలనేలుకొను వాఁడవు గాడవా ? యని యడుగఁ బడెను. అందుపయి నాపరదేశియం దసూయత గలవాడై యిల్లునేకి యాతని కరిణీకమునుండి తప్పించెను.

తనకు నప్పటికి గలిగినంతలో నన్నదానముఅప్పరదేశి మానక చేయుచునే యుండెను. కొంతకాలమునకు దారిద్ర్యము హెచ్చుపెచ్చిల్లుటచేఁ గాశీయాత్రార్థమై యాదంపతులిల్లువడలిరి. కొంతదూరముఁబోవఁగ బాటసారులు కొందరు మూఁడుదినంబులనుండి నిరాహారులయి యన్నాతురులయి బందాపరదేశిగారున్న గ్రామం బెంతదూరమున్నది, యాదాతయింటను నన్నముతోఁ దృప్తులమగుదుమని యనుకొనుచుండఁగావిని సిగ్గుఁజెంది యిట్టియన్నాతురులకు నాకలిఁదీర్పని బ్రతుకేల? ఇంట మిగిలియున్న రుబ్బురోలు విక్రయించియైన వీరందరిని దనిపి మరిపోదమని యాదంపతులు నిశ్చయించుకొని యాబాటసారులకంటెముందుగనిల్లుసేరి రుబ్బురోలు దొర్లింపఁగా దానిక్రిందనసంఖ్యాకమగు సువ

ర్ణంబులు దొరికెను. ఇట్లు దారిద్ర్యంబు విడిచి పోవునప్పటి యట్టన్నదానము జయపధ ర్మమే జయమని చెప్పినరీతిని దేవుడువారికి పునరుద్ధారణ శక్తింగలుగజేసెను.

(ముప్పదియిద్దరు మంత్రులచరిత్రము)

పెట్టిపుట్టనివానికి కలుగదని లోకోక్తి కలదు. అనగా పూర్వజన్మమందు ఈయని వానికి నీజన్మయందును దొరకదను నమ్మకముగలదు. వనవాసము చేయునపుడొకదినమందు శ్రీరామమూర్తికిని సీతాలక్ష్మణులకును అన్నములభింపక పోవగా రాముడు లక్ష్మణునితో,

శ్లో॥ ఉత్పతన్నపి చాకాశం విశన్నపి రసాతలం।
చరన్నపి మహీం కృత్స్నాం నాదత్తముపతిష్ఠతి॥

అను శ్లోకప్రకార మూర్ధ్వలోకమున కెగసినను నధోలోకమునకు దిగి పాకులాడినను భూలోకమున వెతుకులాడినను, పూర్వజన్మమందు పెట్టియుండనివానికి నీ జన్మయందు దొరకదని వక్కాణించెను.

మనము చేయు నన్నదానము మిక్కిలి యాకలిగొనినవారి కుక్షిలోబడినపుడును, మహానుభావులగు కారణజన్ముల కుక్షిలో బడినపుడును, దాతయొక్క సద్భావముతో చేయబడినపుడును సత్తరక్షణమందె దానఫలము కోటిగుణితమగును. ఇందుకు నిదర్శనములు

(1) కుచేలుడను బ్రాహ్మణుడు ద్వాపరయుగమందుండెను. పేరునకే కుచేలుడుగాక జీర్ణచేలములన చిరికెలగుడ్డలు ధరించుటచేత నట్టి సార్థకనాముడాయెను. ఇతడు స్వచ్ఛమయిన శ్రోత్రియుడై యుంఛవృత్తిచేత బహుకష్టముతో కుటుంబ పోషణ చేసికొనుచుండెను. బాల్యావస్థయందు సాందీపుడను బ్రాహ్మణోత్తమునియొద్ద శ్రీకృష్ణుని సహాధ్యాయుడై అధ్యయనాదివిద్య లభ్యసించెను. చదువుసాములు విడిచి గృహస్థాశ్రమములో నున్నప్పుడు దరిద్రదేవత విడవనందున నుదరపోషణార్థము శ్రీకృష్ణ భగవానుల నాశ్రయించబోయెను. ఆబ్రాహ్మణుడు తొలిపుట్టువున పెట్టినవాడు కానందున తననుఁ గొల్వవచ్చిన కుచేలునిచెల్మితో మాటాడుసందర్భమున నతని జీర్ణవస్త్రమునం గట్టిన యటుకుల నడిగి భుజించెను. ఇట్లు పెట్టినవానికే పుట్టునను లోకోక్తి సార్థక పరచి యా యటుకులకు ప్రతిఫలముగ నావెంటనే సకలసంపదలు కుచేలుడందెను.

(2) విశాఖపట్నం జిల్లా యందు అజ్జాడయను గ్రామముగలదు. అందు నేటికి చాలాకాలము క్రిందట నిరతాన్నప్రదాత అజ్జాడ చయనులను శ్రోత్రియ బ్రాహ్మణుడు ఒకనాటి నడిరేయి పంచముండొకఁడు క్షుత్పిపాస పీడితుండై యేటావలనుండి అన్నమన్నమని గావుకేకలిడుట విని మిక్కిలి ప్రత్యాసక్తితో వానికిఁ గావలయు నన్నోదకములను పదిలముగ దా స్వయముగ మోసికొనిపోయి యేరుదాటి సాదరముగ నామాలవానికి నన్నోదకములనిచ్చి తృప్తుంజేసెను. చదువరులారా! యీయన్నదాన ఫలమెంతో వినుడు:—కొంతకాలమునకు తర్వాత పొరుగున నుండు యవ్వన బ్రాహ్మణ విద్వాంసుడు నడిగాలమందు మరణమంది ఆశాపాశితుఁడై బ్రహ్మరక్షస్సను పిశాచజన్మ నొంది యొక స్త్రీనింబట్టి బాధింపుచుండెను. బహుదినముల నేక వైద్యు లనేకవిధ చికిత్సలుచేయగ రోగియును, వైద్యులును, విసికి వేసరి కర్తవ్యాంశము దెలియకుండిరి. "ఉదకాద్బ్రహ్మరాక్షస్సే" అజ్జాడ చయనులుగారు నాటిరాత్రి పంచమునకు బెట్టిన యన్నదానఫలము తనకు ధారాదత్తముచేసిన రోగి సుఖియగుటయేగాక తనకుం బిశాచజన్మము వదలునని చెప్పెను. సజ్జనుడగుటంజేసి చయనులుగారట్టి సంకల్పముతో ధారవిడుచుటచేత వారందరు తరించిరి నాటినుండి యిలా గ్రహబాధ తిరిగి యెన్నడును గనపడలేదు. ఈమైత్రీయము గోదావరి విశాఖపట్టణ మండలములలోఁ బ్రసిద్ధము.

బీదలలోగాని, సాదలలోగాని యన్నదానిని లేదనకిచ్చు మహోగ్రవ్రతము నవలంబించువారికిని సర్వస్వము, స్వభార్యయొక్క సువర్ణమంగళసూత్రము (పుస్తె) నుంగూడ లేదన కిచ్చువారికి భక్తవత్సలుఁడును లోకపితయునగు నీశ్వరుండు రక్షకుఁడై సద్యఃకాలమందె (తక్షణమే) అక్షయసంపదలిచ్చును. ఇందుకు దృష్టాంతములు:—

(1) వితరణసాహసాది సద్గుణములయొక్క యవ్యాజకీర్తికి నోర్వఁజాలక తొగరుచీటి భాస్కరుఁడను నియోగిబ్రాహ్మణుని యస్ఖలిత దానవ్రతభంగము చేయవలయునని కృష్ణదేవరాయలు నేటికి రమారమి 400 సంవత్సరముల క్రిందట నొకనాటి సూర్యగ్రహణకాలమందు భాస్కరమంత్రిం బిలిచి తనతోఁగూడ నదికి స్నానార్థ మాతని రప్పించి యుభయులు సుస్నాతులై సువర్ణదానం బెడతెగక పోటీతో జేయునెడ తన ధనంబు పరిమితమగుటంగాంచి భాస్కరుండు:—

శ్లో॥ ద్రవిణం పరిమిత మమితవ్యయమనం జనమాతులీకురుతే।
హీనాంశుకమివ పీన స్తనజఘనాయాః కులీనాయాః॥

పీనస్తనజఘనములుగల కులకాంత హీనవస్త్రయై సంకుచితురాలై యుండు రీతిని మితముగల తన యాదాయమును నమిత వ్యయము లటస్థించి యిక దానముచేయలేనని ప్రజామూలము ఆకులమందుచున్నారు.

'శ్లో॥ పలుశ్లోకమును స్మరించుకొనుచు నిక లేదనుటకంటె ప్రాణంబులువిడుచుట మేలని తనయిష్టదైవంబగు శ్రీరామమూర్తిని ధ్యానించుచు తానదివరకుదెచ్చి యుంచుకొనిన విషపాత్రంబందుకొని త్రాగ బ్రయత్నించఁగ భక్తవత్సలుండును, దుష్టశిక్షకుండును, శిష్టరక్షకుండును, దాతలకుఁ దాతయునగు శ్రీరామచంద్రుడా భాస్కరుని విషపాత్రంబున స్వకీయ ముద్రాంకంబులగు శ్రీరామమాడ లక్షయంబుగజేసెను. "దైవేబలేదుర్బలే" (అనగ దైవబలముతో సాటి బలము లేదు.) అన్నట్లు సర్వశక్తుడగు దేవునియనుగ్రహముగల భాస్కరునియెదుట పౌరుషమాత్రబలముగల యారాయలవారు ప్రయాసతో నలసియు, లేమిచేసాలసియు విముఖుండై నిజనగరుకు జనియె; (ఇకథ ముప్పది ఇద్దరు మంత్రుల చరిత్రమునుండి గ్రహింపబడినది.)

(2) నిట్టల హరియమంత్రి చరితము. ఇదియును 32 మంత్రుల చరిత్రమునుండి గ్రహించబడినది. ఈయన శ్రోత్రియుఁడు. అనఁగా నిప్పటివైదిక నియోగితెగలలో వైదికి వితరణ సాహసాది గుణములు గలిగియు విశేషధనవంతుడగుటచేత భాస్కరాదులకంటె మించినదాతయను కీర్తి వడయుచునుండఁగ నితరులగు సచివోత్తములగు నియోగిబ్రాహ్మణులాదాతను వంచింపఁదలంచి తమతమకడనున్న భట్టుకవులంబిలిచి యడిగి లేదనిపించుకొనిరండనగ నందొకభట్టుకవి యాదాతను దర్శించి, ధనవంతుఁడయినను నరుండు లోభియను ననుమానముతో,

క॥ నిజమా రాజ్యసుఖంబులు । నిజమా తరుణీవిలాస నిరుపమలీలల్ ।
నిజమా సంపచ్చయములు । నిజమా యీజీవనంబు నిట్టల హరియా॥

అను పద్యంబువిని యుదారుండుగాన, నాతను నిట్లే తోఁచెడు నని సంతసించి మోయఁగల సువర్ణం బా యర్థికి నీయఁబోవ నేనడిగినప్పు డిండని కవి తెలిపి పోయెను. వెంటనే మఱియొకభట్టు దర్శించి యాదాతంగూర్చి చెప్పినపద్యము.

క. ధీరోదార గుణంబులు గారణజన్ముకుబేర గరపగవలెనా
ధారుణిలో వెంకాయకు నీరెవ్వరు పోసిరయ్య నిట్టలహరియా.

అనిచెప్పిన తన యభినివేశంబు దెల్పినందుకు మెచ్చి యతడు తూగునంత బంగారము బహుమాన మిచ్చెద గొనుమనెను. యాభట్టుకవియు మునుపటి కవివలె తానుగోరినప్పుడీయవలయునని బలికి నిజేచ్ఛం జనిరి.

పిమ్మట మిగిలిన భట్టుకవులందరు బహుమతు లందగోరి యేకముఖంబుగా స్తుతియించినపద్యము.

క. నిట్టలహరియుండై యిల బుట్టెను సురధేనుకల్ప భూరుహములదా
మట్టులగాకుండిన చో నెట్టులనిడునర్థికోటి కీప్సితఫలముల్.

ఈపద్యంబునకు మిగుల నానంద భరితుండై మీరు కోరినదిచ్చెదనన మాకందఱకు మీయిల్లుచూర విడువవలయునని కోరిన సరేయని యొకజాము చూరవిడచెను. వారందరును గొన్నిజాముల వరకు దేవిడి యొద్దనె దాతను కుటుంబముతో నిల్పి మోయగలిగినంత ధనముగొనిరి. ఇకనేమైన మూల్యముండు నాయని యామొదటి కృత్రిమ యా[illegible]శాస్త్రి తమకు వాగ్దానముచేయబడ్డ ధనముల నిమ్మనిరి. అంతనా సౌదాత తన కుటుంబముపైన యొడలి నగలన్నియు నొలిచి తూచియిచ్చెను. అవి సరిపడనందున తుదకాదాతయొక్క ధర్మపత్ని పతియభిప్రాయంబెరింగి యొకపసుపుకొమ్ము నూత్రమ్మున ధరించి గతమానంబుఁ దులనిడుటయు వారలా సాహసంబునకు సంతసిల్లి చెప్పినపద్యము.

“క. దాతలదాతవుగదరా భూతలమున నెట్టిసుకృతముం జేసిరో కో
ఖ్యాతిగలనిన్నుగనుటకు నీతలిదండ్రులు గడంగి నిట్టలహరియా.

అని తమవచ్చినవృత్తాంతంబు చెప్పుటయు అంతనాపండితాఖండలుని భాండాగారంబు తెప్పటివలె నిండియుండెనట.” (మంత్రుల చరితము.)

ధర్మగుణము, భూతదయ మొదలగు సుగుణములు క్రీస్తవులందేగాని హిందూ మతాదులందు లేవని కొందఱ క్రైస్తవుల యభిప్రాయమని యెఱింగి “ప్రాచీన హిందూ

దేశము" అను శీర్షిక క్రింద శ్రీరవీంద్రనారాయణఘోస్ ఎమ్. ఏ. ఆంధ్రభారతీయమునకు మచిలీపట్టణపు 1912 సం॥ జనేవరి నెలపత్రికకు వ్రాసిపంపిన యంశములు ప్రస్తుత త్యాగవిషయము (దానధర్మముల) తో సంబంధించినవిగాన వాని సారాంశములిందు గ్రహింపబడుచున్నవి.

(1) సూరతు పట్టణమందనేకాలయములుండెను. అందు "వణిగ్వరవైద్యాలయము" మిక్కిలి ప్రసిద్ధము. క్రీ. శ. 1780 సం॥నకుఁ బూర్వము మంచి స్థితిలో నుండెను. రోగగ్రస్తజంతువులు, ముసలివారు, వికలాంగకములగు మృగములచట సంరక్షణము నొందెను. క్రీ. శ. 1772 సం॥ గుఱ్ఱములు, గొఱ్ఱెలు, గాడిదెలు, కోతులు, కోళ్ళు, పావురములు మొదలగు జంతువులు సత్కారములనొందెను. క్షుద్రజంతువులగు ఎలుకలు, చిట్టెలుకలు, నల్లులకు గూడ నెలవొసంగఁబడెను ఒకతాబేలచట సురక్షితముగ 75సం॥ జీవించెను.

(2) నీపొరుగువానిని నీవలెనె యిచ్ఛయింపుము, అను నీతి ప్రతిజాతియందును వ్యాపించుచున్నది. ఈవిషయములో ననేకజాతులవారు తమతోడిమానవులనే ప్రేమింపుడని [illegible]. అయితే భరతఖండవాసులు తమతోడి మానవులయందే కాక తక్కిన యశేష చేతనములందున్నుగూడ దయగలిగి యుందురు. "ఏవంతు పండితైర్జ్ఞాత్వా సర్వభూతమయం హరిమ్" అను విధినిబట్టి ఈశ్వరుడు సర్వచేతనములందు గలడని చదువరులు గ్రహించి ప్రతిప్రాణిని గౌరవించుచున్నారు. హిందువులు పిపీలికాది బ్రహ్మపర్యంతము గల ప్రాణికోటిని ప్రేమతో జూచుచుండగ నితరులు మనుష్యులనుమాత్రము ప్రియముతో జూతురు. ఈసంగతి "కొలంబొనుంచి ఆల్మోరావఱకు" అను గ్రంథముయొక్క 35, 39, పుటలందు లిఖించబడియున్నదని సదరు ఘోసుగారు తెలిపిరి.

(3) హిందువుల ధర్మమునకు హద్దుపద్దులేదు. వీరిధర్మవైశాల్యము క్రైస్తవులెఱుగరు. ఎఱుఁగఁజాలరు. పూర్వకాలమున ఉత్తరహిందూస్థానమును పాలించిన శ్రీహర్షవర్ధనుఁడను రాజు క్రీ. శ. ఏడవ శతాబ్దమున (నేటికి 13 వందల సం॥ల క్రిందట) ప్రయాగ పట్టణమందు పంచవార్షిక మహాసభఁగావించెను. ఆసభకు సామంతరాజులందఱు విచ్చేసిరి. అతిథులు, అభ్యాగతులు 5 లక్షలు వచ్చిరి. దానధర్మములు 75 దినము

లు జరిగెను. ఈతరుణములో జరిగిన చర్య మిక్కిలి వింతగనుండెను. నాలుగవ నాడు పదివేల బ్రాహ్మణులకు విందుపెట్టెను. ఒక్కొక్కనికి నూరుచొప్పున బంగరుకాసులను, నొక్కొకమంచి ముత్యమును, క్రొత్తబట్టలును, పుష్పసుగంధములను సమర్పించెను. చిత్రవిచిత్రముగ తక్కిన 71 దినములు దానధర్మములు జరిగెను. ఇట్లు రాజా తనవిత్తమంతయు ధర్మముచేసి తదనంతరము తనయావత్తు జవాహిరి తుదకు కట్టుబట్టల స్వస్థ మాసములో త్యాగముచేసి సర్వత్యాగియై, సన్యాసియై, యొకశాటియిమ్మని తనయక్కగారిని యాచించెను.

(4) హిందువులలో సదావ్రతమను నొక సమాజముగలదు. నిశ్చలమగు దైవభక్తియు నతిథియభ్యాగతుల సత్కారమును దీనికి ముఖ్యోద్దేశ్యములు. ఈ సదావ్రతమును గూర్చి "పూర్వ హిందూదేశ చారిత్రము" నందు భోజపురరాజు, వార్దారసింగను కాయస్థుడు, అబ్దుల్ నాసురను మహమ్మదీయుడు, శ్రీ [illegible] నారీరత్నమును, లాలా రాజాసిపు, లాలాకానంగ, యనునిద్దరు [illegible] అతిథి, యభ్యాగతులకెల్లరకు సంతర్పణముచేయువారిలో ముఖ్యులని మంట్గోమరి మార్టిన్ గారు వ్రాసియున్నారు. పూర్వాచారమను "సదావ్రతము అఖండ దైవభక్తి" యని చెప్పుదురు. దీనింబట్టి నిజమైన హిందువులు నిత్యము శక్తికొలది దానము చేయవలయునను విధిగలదు.

దానధర్మము, భూతదయవిషయములలో నేటికి 13 వందల సం॥ లక్రిందట నుత్తరహిందూస్థానము నేలిన శ్రీహర్షవర్ధనుని కాలమందును నేటికి నాలుగువందల సం॥ల క్రిందట నాంధ్రమును పాలించిన కృష్ణదేవరాయలవారి కాలమందును నడచిన వ్యవహారమార్గములు వేర్వేరుగనున్నవి.

శ్లో॥ ఔదార్యస్య తృణంవిత్తం శూరస్యమరణంతృణం।
నిష్కామస్యతృణంనారీ నిస్పృహస్యతృణంజగత్ ॥

అను శ్లోకప్రకారము శూరుడు మరణమును, నిష్కాముడు కాంతను, నిస్పృహుడు జగత్తును గడ్డిపోచగఁజూచినట్లు ఉదారుడు ధనమును గడ్డిపరకగా నెంచి దానధర్మములను భూతదయయును బ్రదర్శించును.

బ్రిటానియా వారు మనదేశమును పాలించు నీనూటయేబది సంవత్సరములలో కడపటి యర్థశతమానములోఁ దటస్థించిన దేశీయ విచారింతము:—పందొమ్మిదవ శతాబ్దమధ్యమున నిండ్యా తెలుగు సంగ్రహ భూగోళముంబట్టి భరతఖండ జనాభా పదునాల్గు కోట్లుగనుండెను. అయితే 1911 సం॥ మార్చి జనాభా గణితి ప్రకారం 31½ కోట్లుగ నుండెను. దీనింబట్టి కడచిన అరవై సం॥ల క్రిందట నూరుమంది జనాభాగల పల్లెలో నేడు 225గురు జీవులుందురు. తదనుకూలముగ పశుపాషాణ పాదపములును, ఖనిజ, వృక్ష, జంతుకోట్లు, దేశపాలకుల పౌరుషశక్తివలన గలుగు, కృషి, వాణిజ్య, గోరక్షణ, మశీదములును, శిల్పములును, చదువులు, సాములు, గరడీలు, మార్గములు, ధూమశకట మార్గములు, తంతితపాలు, యంత్రములు, జలాధారములు, మొదలగు దేశాభివృద్ధి సాధనములు హెచ్చుగ పెచ్చు పెరుగుటచేత దేశసంపదయును ఇబ్బడి ముబ్బడిగ హెచ్చెను. బ్రిటానియావారిరాజ్యము రాజ్యాంగములు కాలానుసరణముగ వర్ధిల్లి దేశమునొక్క కలిమి, తెలివితేటలు, నెమ్మది, సుఖము, హెచ్చి గతకాలపు దారిద్ర్యము, లేమి, అంధోళము, అణగఁటేసవి. అందుతో త్యాగరీతులును మారినవి. గతకాలములలో మార్గాయాసపడి 2, 3 దినములన్నము దొరకక తిరుగు యాచకావళియగు భట్రాజులు, కవులు రూపుమాసిరి. బహుళముగ వారిప్పుడు స్వతంత్రవృత్తులగు కృషివాణిజ్యాదులచేత జీవించుచున్నారు. ప్రాచీనకాలములో జమీందారులు, సామంతరాజులు, జాగీరుదారులు, భూఖామందులు మాత్రమె ధనవంతులైయుండిరి. ప్రస్తుత మన్ననో బ్రిటానియా రాజ్యాధికారముక్రింద వ్యవహరించు జమీందారులు, సామంతులు, భూఖామందులు, రయతులు, నాటువర్తకులు, కోస్తావర్తకులు, వకీళ్ళు, వైద్యులు, శిల్పులు, ఉద్యోగస్థులు, కంట్రాక్టర్లు, బోధకులు మొదలగు బహుజనులు ధనవంతులై యున్నారు. వారిలో సౌదార్యముగలవారు పెచ్చుపెరిగియున్న జనాభాలో తటస్థించిన వేడుమూకలలోనుండు బీదలకు, రోగులకు, వికలాంగులకు, వృద్ధులకు, బాలవితంతువులకు, దిక్కుమాలిన బిడ్డలకు, దిక్కుమాలిన పిన్నలుమొదలగు దీనులకు నన్నవస్త్రములు, ఔషధములు, సత్రములు, శరణాలయములు, పాఠశాలలు నొసంగుచున్నారు. వారల దాన ధర్మముల కీర్తిప్రతాపములు, వారిభూతదయయు పూర్వకాలపు భట్రాజులయొక్క కృతుల పూర్వకముగ వెలువడుచున్నను, వార్తాపత్రికలమూలముగ పత్రికావిలేఖకులు బహుముఖములుగ శ్లాఘించుచున్నారు.

ఆ 1911 సం॥ 12 డిశంబరు తేదీని ఢిల్లి పట్టాభిషేక మహోత్సవ కాలమందు మహోన్నతులైన పంచమజార్జి రాజచక్రవర్తిగారు నిండు సభయందు హిందూస్థానీయులగు భరతఖండ బీదపిల్లల ప్రథమ విద్యాభోధనమునకు (Belementary Education of the poor young Hindus.) వార్షికముగా అర్ధకోటి రూపాయలు విరాళమొసంగిరి. మఱియును హిందూ మహమ్మదీయ సంతతులలో మహామహోపాధ్యాయులకును షంషుల్ ఉలమాలకును వార్షిక వితరణ వేతనముల నొసంగెను.

స్వదత్తాద్ద్విగుణంపుణ్యం పరదత్తానుపాలనం.

అను మహావచన సరణిని వాటి తరుణమున పైన వివరించిన దానధర్మములను భూతదయంబాటెడు సదాచారులగు జమీందార్లు, సామంతులు, భూస్వామందులు, రయితులు, వర్తకులు, వకీళ్లు, వైద్యులు, శిల్పులు, ఉద్యోగస్థులు, కంట్రాక్టరులు, బోధకులు, మొదలగు వారికి నుత్సాహము పురికొల్పుటకై రాజచక్రవర్తిగారును వారితరఫున వారి ప్రతినిధులగు గవర్నర్ జనరల్ అండు వైసురాయిగారు నొసంగిన యోగ్యతాపత్రికల సంఖ్య వలన ప్రస్తుతమున నయ్యుదయాస్తాచలసేతు సీతనగ మధ్యాచారులలోను ధార్మికులలోను రాజమాన్యులు, రాజపూజితులైన వారందరిని స్పష్టముగ నందరికిని దెలియుచున్నది.

వీరిలో సదాచారగుణము, వ్యవహారజ్ఞానము, దేశభక్తి, రాజవిశ్వాసము మొదలగు సుగుణరాశి యనందగు వెనుకం జేర్కొనంబడిన పురుషరత్నముల చరిత్రము విస్పష్టముగ వర్తమానపత్రికల మూలముగం బ్రకటితమై యుండినను ఈగ్రంథమును జదువువారికి హృదయరంజకముగ నిట విశదపరచబడుచున్నది.

ఆనరేబిల్. వి. కృష్ణసామయ్యరు, సి. ఎస్. ఐ. గారు.

ఈమంత్రీంద్రుడు ద్రావిడబ్రాహ్మణకులోత్తముండు. చెన్నరాజధాని దొరతనమువారి కార్యస్థానములలో నియోజితులై క్రమముగ నున్నతన్యాయసభాధిపతులై

తునకు గొర్నరువారి శాసననిర్మాణ సభాసభ్యత్వం డాయెను. ఈయనగారి జీవితకాలము యొక్క కడపటి సంవత్సరమున గవర్నరుగారి కార్య నిర్వాహక సభయందు గూడ అధ్యక్షుండా (Executive Council member) యెను. మద్రాసు రాజధానిలో నీ యున్నతపదవిం జేకొనిన ప్రథమగృహస్థుం డీ మంత్రిశేఖరుండె. ఈ యయ్యరుగారికి వృద్ధాప్యము రాకముందె ఆ 1912 సం॥ జనేవరు నెలలో నకాలమరణము సంభవించుట చేత ఈయనగారి పరిచయులు, స్నేహితులు, మిత్రులు, బాంధవులు, సహచరులెగాక ఈయనగారిని వినికిన వారు విచారమునొందనివారు లేరు.

ఆచంద్రతారకమగు నీపురుషుని కీర్తిశరీరమెగాక, స్థూలశరీరముయొక్క విగ్రహముకూడ ప్రతిష్ఠించుటకు చెన్నపట్టణవాసు లందఱొక మహాసభ 1912 సం॥ జనేవరి 16 తేదిని గావించిరి. అప్పటి సభికులవలన చేయఁబడిన ప్రశంసలు 1912 సం॥ జనేవరినెల 26 తేది కృష్ణాపత్రికయను వారపత్రికాముఖమున వెల్లడియగుటంజేసి వానిని మా చదువరుల కుతూహలము నొందించుటకు టూకిగా నిచట హత్తింపుచున్నాను.

చెన్నపురి షెరీఫ్ మో॥ లాసర్ గారు.

ఈసభావిషయకములగు సంగతులను నుపక్రమించుచు మున్ముందు సభయం దియ్యఁబడిన వానిలో హాజరుకాలేని గృహస్థులు సానుభూతిని కనపరచుచు బంపిన జాబులు, తంతివార్తలు చదివెను. అందొకటి రామస్వామిశాస్త్రిగారు సహస్రరూప్యములను విరాళము నిచ్చుచున్నామని వ్రాసిపంపిరి. తదనంతరము ఈసభకు నగ్రాసనాధిపత్యము నాపాదించి ఘనతవహించిన కార్మికేలు ప్రభువుగా రిట్లుపన్యసించిరి:

గవర్నరుగారి వ్యాంక్యూటింగువాల్లు నీకార్యమునకు సభికులనుగుటవలనను దానికి తత్పరంగీకరించుట వలనను అయ్యరుగారియందు తమకందఱికిని గల గౌరవము బహిర్గతమగుచున్నది.

తామింగ్లండు నుండిచటకు రాకముందె కార్యనిర్వాహక సభ్యత్వమును అయ్యరుగారు తగినవారని తెలిసియుంటిమనియు సభ్యతాస్థాన అయనగారిని జూచి యితరులు నేర్చుకొనదగిన ప్రాయాగలవారనియు, తామిండ్యాకువచ్చిన తోడనే తమసహోద్యోగులగు అయ్యరుగారితో పరిచయము కలుగజేసికొని రాజ్య కార్యాలోచనలో వారితో స్వేచ్ఛగ చర్చించుచుండెడి వారమనియు అభ్యంతర మేమియులేక పొరపడిన యంశములలో పరస్పరాభిప్రాయములుకూడ బలుకుకొని పొరపాటును విశదపరచుచుండెడి వారనియు, తాము జవాబుదారీ వహించి పరిష్కరించు నంశములలో అయ్యరుగారితో చర్చించి సంగతులను గ్రహించుచుంటిమనియు, తమ భరతఖండ స్నేహితులలో మొదటివారే అయ్యరుగారనియు, అయితే ఇట్టిస్నేహము అయ్యరుగారి యకాల మరణమువలన భంగింపబడెననియు, ఇందుచేత వారిగౌరవార్థమై నడపబడిన యీసభకు అగ్రాసనము నంగీకరించుట వ్యసనకరముగనుండెననియు దేశభక్తుండును ప్రభుభక్తి పరాయణుండునగు నీపవిత్ర చరితుని జ్ఞాపకార్థమేర్పడ తలచిన దానికి మనమందరము విధికృతముగ సహాయము చేయవలయుననియు చెప్పిరి.

అటుపిమ్మట సర్ మర్రే హామిక్కుగారు వక్కాణించిన సంగతులు:—అయ్యరుగారు తమతోనొక సంవత్సరమే కార్యనిర్వాహక సభలో సభాధ్యక్షుండుగ నుండెననియు అదియె వారి జీవితాంత వత్సరమనియు అట్టితరుణములోనే తానాయనగారి యంతరంగ స్నేహితుడనై యుంటిననియు, ఆయన మరణమువలన దొరతనమువారు పట్టుదల విశ్వాసముగలయుద్యోగిని పోగొట్టుకొనిరనియు, ప్రజలు పరోపకారి, మార్గదర్శియునగు వారిని గోల్పోయిరనియు, అట్టి దుఃఖమును తెలుపుటకె యిట్లు చేరితిమనియు, అయ్యరుగారు చేయు దానములు గుప్తములనియు కుడిచేతిదానము ఎడమచేతికైన గోచరము కానీయరనియు చిట్టచివర సంవత్సరములో నొకపోరియైనను నయ్యరుగారుచేసిన దానధర్మములనుగూర్చి తమకు తెప్పలేదనియు, అయ్యరుగారి నిగర్వము, పట్టుదల, దయ, విద్వత్తు, గొప్ప ధర్మగుణము, ఎడతెగని కార్యాసక్తి అను సద్గుణములుమాత్ర మాయనయందు గురుతుగ నున్నవని సంతోషపడుచున్నాననియు, ఉపన్యసించిరి.

మరియు హామిక్కుగారికి [illegible]గారి పరిచయము మొదట శాసననిర్మాణ సభలో (Legislative Council) కలిగెననియు, అవగాహనముకాని చిక్కువిషయములో సంయతము సులభముగ నీరసంగతిని [illegible] వీరిసభ్యులందరి [illegible] తమయందు జేసిన చెలిమివిశ్వాసము [illegible] తర్వాత నీరూపకరు సంవత్సరములో ఆయనగారి గ్రహ-

శక్తిని, కుశాగ్రబుద్ధిని, వినిమించి వీరియందుండు న్యాయప్రతిపాదనను దేశ క్షేమము కొఱకు కార్యముల నెరవేర్చుటయందు దీక్షను జూచి యాతనను మెచ్చుకొన సాగితిమని యు, పరులయందు గౌరవము, స్నేహితులయందు ప్రేమ గల యీ పురుషరత్నమును మ రువఁజాలననియు, ఢిల్లీ కారొనేషన్ దార్బారోత్సవమయిన తర్వాత ఢిల్లీనుండి మద్రాసు కు తిరుగు ప్రయాణములో తాము పరస్పరము చూచుకొన్న చూపులే కడసారిచూపు లనుకొనలేదనియుం జెప్పిరి.

చెన్నపురి బిషప్పుగారు.

ఈ క్రైస్తవమతగురువుగా రుపన్యసించిన సంగతులు మఱింత ఘనతరములు:— బిషప్పుగారికి లౌక్యవ్యాపారములతో సంబంధము లేదు. సవరుచేయఁబడిన వర్ణనలు చాలామట్టుకు నయ్యరుగారి వ్యవహారముతో సంబంధించినవనియును తాను లౌక్యుఁడు కానియు అయ్యరుగారు లౌక్యప్రజ్ఞతో తనకు పరిచయము లేదనియుం జెప్పుచు తనకు నత్యంత గౌరవనీయుఁడగు నిస్నేహితుని పోగొట్టుకొంటి ననిరి. అయ్యరుగారి స్నేహాధర్మమే ఆయనకు నంత గౌరవార్హతఁ దెచ్చినదనియు, ఈదేశము యొక్క రాజకీయావస్థయందు మతభేదములను జాతివిశేషతను గుఱించి యాలోచింపని హైందవులకు మిక్కిలి సహాయకారిగ నున్నదనియుం జెప్పిరి.

కృష్ణస్వామయ్యరుగారి వర్తనమునకంతకు నాధారభూతములు, గాఢమగు ధర్మానురక్తి, మతభక్తి ఇవిరెండు వీరికి ముఖ్యప్రేరేపణములు. ఈ రెండు సుగుణములె మాయిరువుర స్నేహమునకు నాధారభూతములు. పరిశుద్ధములు, గౌరవనీయములు, న్యాయవంతములు, ప్రియవంతములు నగు విషయములలో త్రికరణశుద్ధిగ నీయన పూనికవహించుటకు ఈయనపై యొక్కు వ్యవహారభారములు పెట్టుకొనినది మతమే గమ్యస్థానమని రూఢిపరచినారు. మతమునందును, ధర్మమునందు నీయనకుగల విశ్వాసముచేతనే వీరిని నాయను

స్నేహముమరిపది. ఇట్టి విశ్వాసమే ఈయనగారిని బలవంతునిగ, జనరంజకునిగఁజేసిన మూలభూతమని.

సర్ సుబ్రహ్మణ్య అయ్యరుగారు సూక్తులు:—

కృష్ణస్వామి అయ్యరు గారిని నేటికి సుమారు 24 సం॥ నుండి యెఱుంగుదుమనియు, తమపాతశిష్యులు సుందరయ్యరుగారితో మొదట చూచితిమనియు, అప్పటిమొదలు పదిసంవత్సరము లెడతెగని పరిచయము గలిగి యుండెననియు. తమ శాశ్వ జీవితకాలములో నేర్చుకొనిన దానికంటె నీఅయ్యరుగారివలన విశేషముగా తెలిసికొంటిమనియు, పరోపకార బుద్ధియె యీపురుషునికి సహజ గుణమనియు, పరకార్యమును స్వకార్యముగభావించువారనియు బలికిరి.

మఱియును కృష్ణస్వామయ్యరుగారి ధర్మగుణములను మెచ్చి 19 8 సం॥వ కేసరీ హిందూపత్రికను పారితోషికముగ వీరికీయబోవగ తాను మెరమెచ్చులదాత గాననియు ఇట్టి గౌరవమునకు తాను తగనని నిరాకరించెననియు, తామెఱింగినంతమట్టుకు నంత ధర్మబుద్ధిగలవారిని చూచియుండలేదనియు వచించిరి.

కృష్ణస్వామి అయ్యరుగారి దానధర్మములు రెండులక్షల రూప్యములకు మించినవియు వీరికిం తెలియనివి యున్నయోగలవనియు వీరి ప్రతిమను హైకోర్టు హాలునకు నెదురుగ స్థాపించుటయు క్రమమగుచున్నదనియు పట్టభద్రులలో కృతార్థులైనవారిగూర్చి యిచ్చియున్న యుపన్యాసములలోనున్న మహావాక్యములు కొన్ని. దీనిపై చెన్నపట్టణపు దేశసేవయే సకలనీతిసారమని భావికాలపు హిందువులకు తెల్పియున్ననియు, ఢిల్లీ పట్టాభిషేకోత్సవమునకై మహరాజులవలెడి ప్రయాణమై కాశ్మీరమందు వేదాంత శా-

ప్రోత్సాహవృద్ధికై యీ నొక సంఘ నిబంధన లంగీకరించియు నిట్టి పవిత్ర ధర్మమును గౌరవార్థ ము మనమిట్లు సభచేసితిమనియు నుపన్యసించిరి.

స్థూలత్యాగము యొక్క రూపములు.

1. ముష్టి:—ముష్టియనఁగ గుప్పిడి లేక పిడికిలి-పిడికెటికో నిచ్చు ధాన్యము మొదలగు వస్తువులును, పిడికెను గూడ ముష్టియనఁబడును. సోమరిపోతులగు నన్ని వర్ణములవారును అవసరమున్నాలేకా, దేహపటిమ గలిగియుండు మిక్కిలిగ దీనికి నొడంబడుటచేత నీముష్టియను త్యాగము మిక్కిలి నీచముగ నెంచుచున్నది. ఇందు నిరోగిముష్టి, వెలమముష్టి యనునవి రెండు చిత్రగతులు గలవి. 'చింతచచ్చినను పులుసుచావద' న్నట్లు బింకముతో గుప్పెడు గింజ లిమ్మని నిరోగియును, లంచము లేక ఖాసాతో 'ఓరి అగుప్పెడు వేసెదరు ఎత్తుకొనిరా' అని వెలమదొరగారును, అజ్ఞార్థముగ నడుతురఁట. వీరముష్టియను మఱియొక ముష్టికలదు ఆముష్టివాండ్రు వీరముష్టివాండ్రు. వైశ్యుల నడుగుకొని జీవింతురు. సాలీలను, పంచాననమువారిని, కోమట్లను, బ్రాహ్మణులను, మాలమాదిగెలను దేవిరించి బ్రతుకు కులములు గలవు.

2. భిక్ష:—(భిక్షము, బిచ్చము, బిచ్చ) యతులనఁగా సన్యాసులకిడు భోజనమునకు భిక్షయందురు. ముష్టివాండ్రుకొందఱు ముష్టికిబదులు 'బిచ్చ' మని యరచెదరు.

3. మధుకరము:—మధుకర మనఁగ భిక్షాన్నము లేక అడుగుకొనిన యన్నము. పామరులు రాత్రిందు 'మాదోకాళము' అనియరచుచుఁ బట్టెను చొప్పున అన్న మడుగుకొందురు. మధువనఁగా తేనె. తేనెను తేయునది కాఁగాఁ దుమ్మెదకు మధుకర మని పేరువచ్చినది. తుమ్మెద యొకపుష్పమునుండి మఱియొక పుష్పమునకుఁబోయి తేనెనుగూర్చునట్లు వేదశాస్త్రముల నభ్యసించు విద్యార్థు లింటింటఁదిరిగి మధుకరములవలె నాహారమును

గూర్తురు. కొందఱు దృఢశరీరులు మాయగొంతుక పెట్టికొని దీనస్వరముతో తమకేమి నిచెల్పుచు అన్నమడుగుకొందురు. కదలలేని కుంటివారు, రోగులు, వృద్ధులు కొందఱు అగతికులై యుంచున్నారు.

4. సంభావన:—సమ్యక్ భావనతో నీయఁబడిన మూల్యము సంభావన. అట్లుభావింపఁబడు పండితులకు, కవులకు, భట్టుకవులకు, గాయకులకు పరిహాసకులకు, పౌరాణికులు మొదలగు వారికి శుభాశుభములందు నీయబడు గౌరవసూచకమగు రొక్కము సంభావన. ఇప్పుడీ తెగలవారు దేశకాలపాత్ర భేదములచేత సన్నగిలుచున్నారు. గనుక సంభావన, కవీశ్వర సంభావనలు రూపుమాసి బీదల సంతర్పణలు, జాతీయపాఠశాలలు, కర్మశాలలు, బీదబాల రక్షకశాలలు, మొదలగువాని చందాలక్రిందనుపయోగింపబడుచున్నవి.

5. బహుమానము, బహుమతి, బహుమన్నించి యీబడినది బహుమానము. శుభకార్యములందు సాత్రికులకు, పండితులకు, వైద్యులకు, గురువులకునిచ్చు వస్త్రాభరణాదులును, పాఠశాలా పరీక్షల యందుఁ కృతార్థులగు విద్యార్థి విద్యార్థినీలకు నిచ్చు వస్త్రపుస్తకాభరణాదులు బహుమానములనబడు.

6. ఈనాము:—శుభవర్తమానములందెచ్చు వారలకు మెహనతుగఁబనిఁచేయు కూలివాండ్రు, బంట్రోతులు, పడవకాపులు, బండివాండ్రు, పశువులగాపరులు, గుఱ్ఱపువాండ్రు మొదలగువారికినిచ్చు నీవియీనాము. హిందూమహమ్మదీయ రాజ్యకాలము లో శ్రోత్రియులకు భట్టులకు నీబడిన భూములుగూడ ఈనాములనబడెను.

7. కట్నములు:—శుభాశుభములందు ప్రత్యాసక్తిగ చదివించబడుమూల్యములు వస్త్రములు, ఆభరణములు మొదలగునవి కట్నములు. అన్నికులములలోను పెండ్లికొడుకులకుఁ కట్నములకేటు హెచ్చిపోవుచున్నది. దేహారోగ్యము, సత్ప్రవర్తనము లోకవాస

న, శాస్త్రవాసన, సద్వంశము, కుశాగ్రబుద్ధి మొదలగు సుగుణములు గలవాడెవ్వడును మెప్పుకొనడు. లంచములు పుచ్చుకొనువారలున్నంత కాలమివియును సాగుచునేయుండును.

8. శుల్కము:—పేదసంసారుల కన్యలను 10, 11, 12, 13, 14, 15 ఏండ్లవఱకుఁ బెంచి యొకనికిచ్చి పెండ్లిచేసి గృహస్థుగఁ జేసినందుకుఁ బ్రతిఫలము సాధారణముగ ధనరూపమున నొందుదురు. ఇదియె కన్యాశుల్కమందురు. ఇచ్చట దాతలు బేరములాడి ఇంత ధనమిచ్చినఁ గన్యల నిచ్చెదమనుటచేత గన్యావిక్రయులు నింద పాలగుచున్నారు. కాని ధనవంతులగు సంసారులతో బేరములాడక కన్యాదానము చేసిన వారును పయిగా పెండ్లికొడుకునకు నల్పాధికకట్నములిచ్చువారును గొందఱు శుల్క లాభముకంటె ననేకరెట్లు పలుకుబడులుగ లాభము నొందుచునేయున్నారు. ఇచ్చట అవసరము ప్రధానము. ఈయవసరము వలననె కదా వసుదేవుఁడు గాడిదకాళ్ళు పట్టెనఁట. దృష్టాంతములు జూపింపం బనిలేదు. బీదసాదలున్నంతకాల మీ కన్యాశుల్కములు ఘటింపుచునేయుండును.

ధనవంతులగు ద్వితీయవివాహ పురుషులకు నీయౌవన కన్యారత్నములే ముఖ్యాధారములు. ఇది యుండుటచేతనే ఇప్పటి యతిబాల్య వివాహములు కొంతవఱకు తగ్గిపోవుచున్నవి. రజస్వలా కన్యాదానములు దినదినము హెచ్చి దేశమునకు దొడ్డ మేలుచేయుగాక.

9. మామూళ్ళు:—బంట్రోతులకును, మొహరం, దసరా, మొదలగు పండుగలకు చుట్టుకొను నౌకర్లకును, టపాబంట్రోతులకును, పాలీనాగా నిచ్చు దానములు మామూళ్ళనబడును.

10. బరాతములు:— జమీందార్ల తమయాశ్రితులకు, నౌకర్లకు, బంధువులకు, రయితులకు, మునసబు, పెత్తనదార్లకు, కరణములకు పాలీనాగా నిప్పించు రొక్కములు బరాతములు. ఇవి భూవ్యాపకముగ నుండినయెడల నిమేబములందురు.

11. లంచములు:— ప్రతిఫలమునుగోరి కార్యములనగ ప్రజలుద్యోగస్థులకు నిచ్చుధనము లేక మరి యితర రూపకమైన సొత్తు లంచము. త్యాగములలో నీవిధము దొరతనమువారు నేరముగానెంచి దానికి నిర్వచనాదులేర్పరచి శిక్షకు కారణములుగానెంచి యిండ్యా శిక్షాస్మృతిలో చెప్పిరి.

“లంచములేనిమాట పంచములేనిబిట్ట చెల్లవు”, అను లోకోక్తిగలదు. ఇందువలన లంచముయొక్క సత్తా లోకానుభవ పూర్ణులకుం దెలియును. త్యాగశబ్ద మహిమాజాలము లంచమందుకూడదూరి ఒకానొకప్పుడు తిమ్మిని బెమ్మినిగాను బెమ్మిని తిమ్మినిగాను మార్చును. ఇట్టి లోకానుభవమే ప్రమాణముగాని పేర్లెత్తనవసరములేదు శుల్కములు, లంచములు, వ్యవహారములో నవసరముంబట్టి మానజాలవు.

వ్యవహారములో కార్యసాధకులు నాలుగుపాయములు బనాయింతురు. అవి సామము, దానము, భేదము, దండము, అని నాలుగు. ఇందురెండవది దానమనునది. ఈదానము ఈగ్రంథము విమర్శించు 14 వ త్యాగరూపమగు దానకృత్యములోచేరదు. ఇదొక విధమైనత్యాగమని కొందరితాత్పర్యము. (పాలిటిక్సు Politics) అను అర్థశాస్త్రప్రకారము రాజులు రాజ్యసంపాదనమునకైగాని తదితర హక్కులకైగాని యొకరితోనొకరు పోరాడునప్పుడు అవసరముంబట్టి సంధిచేసికొందురు. అందులో ఇచ్చిపుచ్చుకొనడము తప్పించునప్పుడా యీగినిదానమందురు. ఇదిలోకానుభవముగల మాచదువరులకు సులభముగా బోధపడగును.

ఇట్టి వ్యావహారికోపాయములగు సామ, దాన, భేద, దండములుగాక, 1 మాయ, 2 ఉపేక్ష, 3 ఇంద్రజాలము అను మూటినిజేర్చి కొందరుపండితులు సప్తోపాయములందురు. మరియును కామశాస్త్రజ్ఞులయొక్క ప్రకారము ఉపాయములు ఆరు:— సామము, దానము, భేదము, నతి, ఉపేక్ష, రసాంతరము, అనునవి. దానరూపము లిట్టి

వివిధములయ్యెను త్యాగగుణమును గ్రహింపజేయుచుండును. తద్వారా కీర్తివ్యాపిం పజేయును.

12 కానుకలు:—సామంతరాజులు రారాజులకును, ప్రజలు ప్రజాపతులకు పట్టము గట్టు వేళలందును దసరా మొదలగు నుత్సవములందును నిచ్చునీవులు కానుకలు లేక నజరులందురు. ఈకానుకల పద్ధతి 12 డిశంబరు 1911 జనవరిలో ఢిల్లీ దార్బారుసమయమున నిషేధింపబడెను.

13. అక్షయపాత్ర:—ఇది వైష్ణవాచారములోఁ బుట్టినపదము- వారిలో సన్యాసులు 5 ఇండ్లకడ తిరిపె మెత్తుదురు. వారికి బిచ్చమిడుపాత్ర తరిగిపోక బియ్యముతో నిండియుండునని వారినమ్మకము. అందుచే నాపాత్రకు నక్షయపాత్రయన క్షయముకాని పాత్రయని యాపేరువచ్చెను. కాబట్టి ముష్టికిబదులు అక్షయపాత్రయని వైష్ణవులు, స్మార్తులును యనుకొందురు.

14 దానము (డు దాఞ్ - దానేయిచ్చుట) ఇదిత్యాగశబ్దమువలె పైవివరించిన యీవులకు సామాన్యపదమైనను "దానమును,, దానప్రతిగ్రహణమును షట్కర్మలలో కర్మలుగా పాటించుదురు. పర్వదినములందును, యాగాదికర్మలయందును, నైమిత్తిక ములయందును; క్షేత్రములయందును సంకల్పపూర్వకముగ గంభీరవాక్కులతో దంపతులు సువర్ణ, రజిత, ఫల, ధాన్య, కన్య, భూ, సాలగ్రామాదు దానములు చేయుదురు. ఇవి దశ లేక షోడశమహా దానములుగ పరిగణింపబడును. ఇట్టిత్యాగములో దానమునిచ్చువానికి " దాత,, దానము పట్టువానికి "పరిగ్రహీత" యందురు. తక్కిన యీవులకు నింత ప్రత్యాసక్తి యక్కర లేదు. ఒక డబ్బు, అణా, ఒక ఫలము ఒక వస్తువు కొఱకడ్డూలేక నిచ్చినయెడ పుచ్చుకొనును. కుంచెడునూవులు మీరు సంకల్పవిధానముగ 'తిలదానం తుభ్యమహం సంప్రదదామి' యని సంస్కృత వాక్యము

అట్లఁ బదివియయ్యబోయిన సాధారణముగఁ బండితుఁడయిన శ్రోత్రియ బ్రాహ్మణుఁ డట్టి తిలదానమును గ్రహింపఁడు. మనదేశమున దాతచేసినపాపములు దానముతోఁగూడ శ్లో॥ యజమానకృతంపాప మన్నమాశ్రిత్య తిష్ఠతి। తదన్నం వాపిగృహ్ణీయా త్ప్రాకైతకంతగతైరపి, అని చెప్పినప్రకారము దానము పట్టిన వాండ్రు యజమానుని పాపముకొంత పట్టుకొనుటను నమ్మకలదు. ఈపట్టింపుచేతనే లంచములు తీసికొనువారి యిండ్లయందును మోసము, దగా, తప్పుడుసాక్ష్యము, దొంగతనము, దోపిడిమూలముగ నార్జించువారి యిండ్లయందును, దుర్దానములు పట్టెడు, దురాన్నములు తినెడు వారిండ్లయందును భక్తితోఁబిలచినను ప్రాణాలు పోవుచున్నను కొందఱుశిష్టులు భుజియింపరు. యాచించియైనను శ్రోత్రియుని యన్నము తినుట కుక్షిపాపనమనియు నది దొరకనప్పుడు దకపానము వల్లనైన ప్రాణము రక్షించుకొనవలసినదనియు వారి యభిప్రాయము. ఇందుకు లక్షణము:—

శ్లో॥ యాచయేచ్ఛ్రోత్రియస్యాన్నం తదభావే జలంపిబేత్॥

15. దక్షిణ:—దానములతో నీయబడు రొక్కమును దక్షిణయందురు. దానమునుబట్టువానికి దాతనుండి సంక్రమించిన దోషమును తొలగించు సమర్థత కలుగుటకుగాను దక్షిణీయబడుచున్నదని కొందరి తాత్పర్యము. దక్షత యనగ సమర్థత, "దానసాద్గుణ్యార్థం దక్షిణ దానం కుర్వాణః సంప్రదదేనమమ" అని చెప్పుటకు కారణమిదియే. దానమునుబట్టినవాడు తొలగించుటకు సమర్థత నిచ్చునదికాగా దక్షిణ అయినదని కొందరి మతము.

15. భూత:—భరతఖండవాసుల ధర్మకార్యములలో సప్తసంతానములగునవి:—

శ్లో॥ తటాకం ధననిక్షేపం బ్రహ్మప్రతిష్ఠాప్యం దేవాలయం

ఆరామకృతి కూపాశ్చ ఇతి సంతాన సప్తకం॥ దీని తాత్పర్యము:—

1. చెరువు త్రవ్వించుట. 2. ధనమును పాతిపెట్టుట. 3. బ్రాహ్మణాగ్రహార నిర్మాణము, 4. దేవాలయ స్థాపనము, 5 వనప్రతిష్ఠ, 6 కృతినందుట, కృతినిచ్చుట, 7 కూపనిర్మాణము. ఇందు వనప్రతిష్ఠయనగ ఫలభరితములగు మామిడి, పనస, మొదలగు తోటలు పెంచి ఫలము ధర్మము చేయుట. తోట పెరిగి ప్రథమమున ఫలభరితమగు నపుడు తొలిపండ్లు బ్రాహ్మణులు, సత్పురుషులు, భుజింపక గాని యజమానులు భుజింపరు. కాబట్టి ఫలోన్ముఖము కాగా దానిని బ్రాహ్మణులకు చూరవిడుతురు. అనగా యథేచ్ఛగ వారువారు కోయగల ఫలములను కోసికొని పోనిచ్చెదరు. దీనికే 'చూరవిడుచుట' యనివాడుదురు "చూర" శబ్దము, 'చౌర్యము' చోరత్వము నుండి పుట్టిన పదమైనను, దేశ రివాజును బట్టి యిచట చౌర్యముకాదు. మంచిపనియే.

17. ఉపాదానము:—ఉపపాండవులు, ఉపాఖ్యానము, ఉపవిభక్తి యన్నట్లును ఆంగ్లేయభాషలో "లా" ను "బైలా" యన్నట్లును దానమునకు ఉపదానము గలదు. కొందఱు యాచకులు లేక ముష్టివాండ్రు ఉపాదానమని యందురు. దీనికి బిచ్చమని యర్థము.

18. యాయావరము:— (దీనితద్భవము అయివారము) అనగా ధాన్యము యాచించెడు వారికి చెల్లును. అయితే విప్రగాండ్రలో కొందఱు బ్రాహ్మణులు తమ యజ్ఞానము తెలుపుటకు 'వ్యాయవారము' నియందురు. ఈగ్రామ్యపదము కొందరు సామాన్యులు హేళనగ ఏడువారములపైని యెనిమిదవ వారమునకు చెల్లునందురు. (యాత్యాయాత్యాపృణీతయితి యాయావరము) సీతారామాఖ్యానము, రామచంద్రస్వామియం కారివాపుదేవ, తిరుపతిపు శేఖరణం మొదలగువాక్యములను వానిలోనున్న పరమార్థము తెలియంగక ముష్టివేయుడు. బిచ్చముపెట్టుడు అనుమాటలను ప్రతిపదములుగ భావించి యుండెంటనిరసించు కొందఱు పామర సోమరి వేదశాస్త్రులును, వైష్ణవులును వాగొను-

-చున్నారు. వీరు కొందఱు తిథి, వారము, వర్జము మాత్రము చెప్పుచున్న కొందరు పం-చాంగముయొక్క అంగములై యుండరు కాబట్టి నక్షత్ర,యోగ, కరణములు చెప్పలేరు.

19. గూఢచౌర్యము లేక చిత్రవిచిత్రగతుల ద్రవ్యాపహరణము:—హస్తలాఘవముతో హరించుట, జారవిడుచుట, బట్టలో మడచి లేక చెంగులో మూసికొనిపోవుట, తక్కెడయొక్క తట్టను దిగబడునట్లు మరలు విసరివేయుట, చెక్క పట్టికొలుచుట అది మిక్కొల్చుట, నిండురాశిమీద కొలపాత్రతో సరకు త్రోసివేయుట, పిచ్చ పడికట్లు, పిచ్చ కొలపాత్రలుపయోగించుట దబ్బెత్తు అనగా 1¼రూపాయ లేక నోటులను అరుచిన్న మాలరెత్తుకుబదులుగ ఇప్పటి క్రొత్తరూపాయతోగాని అర్ధణాకాసుతోగాని కిరాణాసరకులు తూచి కొట్టకొలది నిరక్షరులను సాక్షరులను మోసముచేయుట గూఢచౌర్యమనదగు. ఇది కొందఱువర్తకవ్యాపారులు, కొట్టుమీద పెత్తనముచేయు గుమాస్తాలు, కూలీలమీద మండుద్యోగస్థులు, తోటమాలీలు, తూచెడు కొలిచెడు వర్తకులు, చిల్లరదుకాణదారులు, పాళ్ళకు సేద్యముచేయు రయితులు, సంతలలో సరకులు తూచెడు కొలిచెడు వర్తకులు సామాన్యముగ నీగూఢచౌర్యమునందు నేర్పరులయ్యున్నారు. కొలిచెడు, తూచెడు, లెక్కించెడు వర్తకుల దుష్ప్రవర్తనవిషయమై వాడుకలోనున్న శ్లోకము:—

శ్లో॥ మానేనకించిత్తులయాచకించిత్ మానేనకించిత్కలహేనకించిత్।
కించిత్కించిద్విహరస్యశేషం వణిక్సహాయా ప్రతిదేవచోరః॥

దీనికి తాత్పర్యము—కొలుచుటలో కొంచెము, తూచుటలోకొంత, మానము చేతమతికొంత, కలహముచేత నింక కొంత, ఆక్షేపము కొంచెము కొంచెము చొప్పున వర్తకులు హరించుదురు కాబట్టి యిట్టివణిజులకంటె మించినచోరులు లేరు. పాళ్ళకు సేద్యముచేయు రయితులవిషయము చాటువార్యగా శ్లోకము:—

ఖలేపాదంత్వగేపాదం పాదంపర్యటతేయవః।
లంబోదరగణేశాయ (పాఠాంతరము)
పోతరాజగణేశాయ సర్వంహారతి పింగళః॥

కళ్ళములో నాల్గవవంతును, గడ్డిలో నాల్గవవంతును పోతరాజును పాతిక వంతును, గణపతి కింకొక పాతికయు నీచొప్పున పాలు అంబారముల పంట యంతయును పింగళయనురయాతు హరించెను.

20. చందాలు:—ఈవిషయమై పండితులు, పామరులు, సంస్థానాధిపతులు, జమీందారులు, జాగీరుదారులు, రయితులు, వర్తకులు, సాహుకార్లు, కంట్రాక్టరులు, ఉద్యోగస్థులు, వైద్యులు, వకీళ్ళు మొదలగు ధనికులు గౌరవార్థముగను, స్వపరలాభార్థముగను కొందరు ముఖ్యముగ పరమార్థముగను కొందరు చల్లచల్లగ దివాలాపాల్పాలగుటకును నీత్యాగమొనర్చుచున్నారు.

21 లాటరి:—వందలు, వేలు, లక్షలకొలది ధనము దొరకునను పేరాసలో నీమోస్తరు ఛాన్సు, లాటు లేక నసీబు అనగా తల్వ్రాతమునమ్మి 1-2-3-4-5-10 రూప్యముల చొ॥ లాటరీ చందాలువేయుదురు. ఒకొక్కడు పేరుఫలమనుభ్రమచేత ముగ్గురునలుగురి పేళ్ళతో వేయించుటయు గలదు. చాలమంది తమద్రవ్య నూటికి కోటికి నొక్కడు సంతోషించునీమార్గము కొందఱి నవనాగరికులకు తగిన పని గన్పట్టుచున్నది. నూత్నబుద్ధిలో విచారించపగనిట్టి (speculation) కోథా యొకవిధమైన జూదమనదగియున్నది ఇట్టిదానిని వ్యసనమని కొందరు పండితులు తలంచెదరు.

22. ఋణము:—ఋణదాతయును వాడుకనుబట్టి యిదియుంగూడ త్యాగములో చేర్పతగిన విషయమైయున్నది. ఋణములు తెచ్చుకొని పెండ్లిండ్లు చేసికొనినవారెందరో నిదానింపుడు. ఋణప్రతిగ్రహీత తీర్చినను తీర్చకపోయినను 'వానినొకయింటివానిఁ జేసితి గద?

యును సంతుష్టి ఋణదాతపొందును. ఋణదానము వ్యవహారవిషయమయినను కొంతవఱ కు పరమార్థవిషయముంగూడ చేరియుండును.

ఋణము చేబదుళ్ళనియు స్థిరచరముల కుదువబదుళ్ళనియు ద్వివిధము. ఋణస్థు లం దఱిలో ఋణము సంపూర్తిగగాని అసంపూర్తిగగాని తీర్పలేని వారు కొంద ఱుందురు. ఇందు కాలదోషవిధి వారికి ఏర్పరుచుటచేత సదరు దాతపరిగ్రహీతలు వాది ప్రతివాదు లై కోర్టులకుం బోదురు. ఇక్కాలమందు దేశసంపద లభివృద్ధి జెందుటచేతను విద్యాబుద్ధు లు ప్రాబల్యమొందుటచేతను (Litigation) దావాలు హెచ్చిపోవుచున్నవి. ప్రజాభి వృద్ధి యయినకొలది వ్యాజ్యములసంఖ్య హెచ్చి స్మాలుకాజులు, పెద్ద కాజులు, భూ వ్యాజ్యములు, వారసత్వదావాలు, సమ్మతిదావాలు మొదలగు వాపతులుకూడ హెచ్చి న్యాయస్థానములు (విలేజి మునసపు, సబ్బు, శివిలు, హైకోర్టులనుపేరిట) ప్రబలినవి. ఇ న్ని కోర్టులను కల్పించుటకును పెంచుటకును ఋణస్థులు ఋణదాతలే కారకులు, ఆధార లు. ఇంతియకాదు వీరు న్యాయతీర్పరులకు న్యాయవాదులకేగాక న్యాయ శాస్త్రములు (Acts, Codes, Rule) నిర్మాణముచేయు చట్టనిర్మాతలకు మిక్కిలిగ పనిపెట్టుచు న్నారు. ఇట్టివ్యవహార వైభవమును వర్ణించుటకు పెద్దగ్రంధములుపట్టును. కాన ఇట్టిశా గరీతి వర్ణన విరమించుచున్నాము.

స్థూలత్యాగఫలితార్థము.

త్రికరణశుద్ధితో చేయు మేలు, న్యాయము, దానము, సుకృతము ధర్మమనవచ్చు ను. పైన వివరించిన వివిధరీతుల త్యాగమును, ధర్మమున జేరును. దాన ధర్మములలో పొరపాటున నపాత్రవినియోగము మొదలగు లోపములు దటస్థించినంతమాత్రముచే దీనిఫలితము కొఱతకమురాదు.

'యతో ధర్మస్తతో జయం' ఎచ్చట ధర్మముండునో యచట సర్వోత్కృష్టత యుండును.

'త్యాగానుసారిణీకీర్తిః' త్యాగము ననుసరించి కీర్తి ప్రకాశించును. అన్నట్లు భారతీయుల త్యాగమునుబట్టియును హైందవములగు పశు పాషాణ పాదపము లిచ్చు సంపత్తునుబట్టియును దాన ధర్మములలోను, భూతదయలోను, భరతఖండము లోకమందున్న యితరదేశములకు గణ్యమై యున్నది.

ప్రస్తుతజనాభా లెక్కలను బట్టియు మనదేశపు యెగుమతి దిగుమతి బూతాను (Food stuffs and grains) సరకుల లెక్కలంబట్టియు నాటునవచ్చు పోవురస్తులో బూతానుసరకులను బట్టియు నన్నము లేక జీవనార్థము భరతఖండము నాశ్రయించుచున్న పరదేశవాసుల సంఖ్యనుబట్టియు అన్నమునకై యితరదేశముల నాశ్రయించుకొనియున్న భారతీయులసంఖ్యనుబట్టియు నితరదేశములకు మనదేశమిచ్చుసరకుల వెలనుబట్టియు మనకు నితరదేశములిచ్చు సరకులవెలనుబట్టియు మనదేశ సంపత్తుయొక్క ఆధిక్యతను దెలిసికొనగలము. అనగ మనదేశమె కాలక్రమమున హెచ్చుగ నితరదేశములకు నిచ్చుచున్నది ఇందుకు ప్రత్యక్ష నిదర్శనము:—

అన 1909 సం॥ మనయెగుమతులవెల రు 194 కోట్లు దిగుమతులవెల రు 160 కోట్లు
1910 సం॥ ,, ,, రు 217 కోట్లు ,, ,, రు 173 కోట్లు
1911 సం॥ ,, ,, రు 230 కోట్లు ,, ,, రు 197 కోట్లు

(కృష్ణాపత్రిక Vol 11 No. 14 ది 8 మై 1913 చూడండి)

'అమ్మా' 'అయ్యా' అనిదేవిరించి యడుగుట యెంతకష్టమో, యెంతనీచమో లేదనుటయు నంతకష్టమే ఈరెండును అష్టకష్టములలోని కష్టములు ఇందుకు—

శ్లో॥ దాసత్వంచ దరిద్రంచ దారాహీనం స్వయంకృషి।
దేహినాస్తి ఋణంపంథా అష్టకష్టాః ప్రకీర్తితాః॥

1 సేవ, 2 పేదరికము, 3 భార్యావియోగము, 4 స్వంతసేద్యము, 5 అనుకొనుట, 6 అడిగినలేదనుట, 7 ఋణబడుట, 8 నిరంతరప్రయాణములు. ఇవి యష్టకష్టములు. మఱియు దేహీయనఁగ ఇమ్ము, పెట్టుము, అని చేయిచాచి యడుగనివాఁడును అట్లడిగినప్పుడు లేదన కిచ్చువాఁడును, త్రికరణముల సత్యము పలుకువాఁడును, రణమందు మడమ త్రిప్పనివాఁడును, పౌరుషవంతుఁడగు మహాపురుషుఁడనియు, అట్టివారింగన్న తల్లియే తల్లి. ఆ మెయే యదృష్టవంతురాలనియు వినుచున్నాము. ఇందుకు పద్యము:—

ఉ॥ నోచినతల్లికి స్తుతి తనూభవుఁడొక్కఁడె చాలు మేటి చే
జాచనివాఁడు వేఁడుకోఁడు జాచిన లేదన కిచ్చువాఁడు నో
రాచి నిజంబుకాని పలుకాడనివాఁడు రణంబులోన మై
దాచనివాఁడు భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ॥

పునర్జన్మలయందు నమ్మకము గలిగిన నవనాగరికులీ వ్యాసమును జదివినప్పుడీ విషయమున:—

శ్లో॥ అదానదోషేణ భవేద్దరిద్రః। దరిద్రదోషేణ కరోతిపాపం
పాపాదవశ్యం నరకం ప్రయాతి। పునర్దరిద్రీ పునరేవపాపీ॥

అను శ్లోకమునుబట్టి పూర్వజన్మమందు పెట్టనివానికి నీజన్మమందు పుట్టుక దరిద్రుడగు కదా? దారిద్ర్యమువలన పాపకర్మలు చేయును కదా? అట్టి పాపమువలన నరకప్రాప్తియే కదా? ఇట్టివానికి దంపురేక జన్మజన్మములందు దరిద్రుఁడై పుట్టుట, పాపియై చచ్చుట తప్ప వేరొకగతి లేదుగదా? ఇందువలన పూర్వజన్మమున పెట్టుట యనునది సంభవింపవలెనా లేదా? అటుల పెట్టుటకు కలిమి యుండవలెగదా పెట్టుటకు. కాబట్టి కలిమి కన్న మార్గమెట్లు? కవి యిట్టి మార్గమాలోచించి తప్పించుకొని యుత్తమ

జన్మ కెంది క్రమముగా గొప్పవాని నొందుట యెట్లు? అను ప్రశ్నలు వేయగలరు. అందుకు సమాధానము:—

(ఈ సమాధానము దీర్ఘముగ వివరించితిని గనుక విసుకుజెందక విని వివరింపుము.)

ఈ విశ్వమునకు బ్రహ్మాత్మశక్తి యను నొకమహాశక్తి హేతువై యున్నది. ఇది చంద్రచంద్రికాన్యాయమున బ్రహ్మమేకాని వేరొకటికాదు. సంకోచావస్థ (involution) అనగా అవ్యక్తమందు నివృత్తియం దచలమై అంతర్ముఖమై బ్రహ్మమేకాని వేరుకాదు. వికాసావస్థ (వ్యక్తత-ప్రవృత్తి) (Evolution) యందు విశ్వమయి పరిణమించును. అవ్యక్తమహదహంకారాది రూపకమై యుండును. ఈ మహాశక్తికి త్రిగుణాత్మిక యని పేరు. త్రిగుణములు సత్వ రజ స్తమస్సులు. వీని మిశ్రముచేత నూరకారము, గంధకము, బొగ్గులకరిపిడి వలన వందలవేల విధములు గల బాణాసంచా యయినట్లు బ్రహ్మాది జీవకోట్లు భేదగుణములు గలవారగుదురు.

ఈజీవు లొకేపని చేయునపుడు ఎట్టిభేదగతుల పొందుచున్నారో చూడుడు:— మీ సేవకులు ఎ, బి, సీ లనువారు ముగ్గురు వరుసగా నొక్కొక్కరుగ మూడుదినములు బజారునకు కూరలనిమిత్తము పంపితిరనుకొనుడు:—

మొదటిదినమందు ఎ అనువాడు దారిపోవుచుఁ బ్రక్కను నిద్రింపుచున్న కుక్కనుచూచియు దాసీనభావముతో దన పనిమీదబోయి దానిని నిర్వర్తించును.

రెండవదినమందు బీ యనువాడు నిద్రించుచున్న నిన్నటి కుక్కనేచూచి కాట్లకుక్కయని సందేహించి యాదారింబోవక మారుత్రోవంబోయెను. ఆలస్య మమృతం విషమన్నట్లా దినమందు వలయుకొన్ని కూరలు లభింపకపోవుటయును, తక్కినవి హెచ్చువెలకు దొరకుటయును, ఘటించెను. అందుచే యజమాని వానిని మఱియొకనీచపు పనిలో బెట్టును

మూఁడవదినమున 'సి' యనువాఁ డాదారినే కూరలకుంబోవుచు నిద్రింపుచున్న స
దరు కుక్కనుఁజూచి యది కరచునను భయముచేత దానిఁదొలఁగింపవలయునని దానిమీఁద
రాయిరువ్వెను. అది మర్మస్థానమందుఁ దగిలి యాకాట్లకుక్క యదరి బెదరి కోపావేశ
మున వానిం దరిమి కాలిం గఱచెను. కాటు లోతుగ దిగుటచేతను, పరుగిడుటలో లేస
బట్ట ముడివిడి కూరలకిచ్చిన రూకలు జారిపోవుటయేగాక కాలికిఁగూడ దెబ్బతగిలి గా
యమాయెను. సీ, యి ట్లాత్మ యాధితోను, భౌతికయాధితోను ద్రవ్యనష్టమునొంది కూ
రలులేక యజమానియింటికిఁ బోయియా వృత్తాంతముం జెప్పి యా యాకస్మికము వలన
దటస్థించినబాధకయి ౨, ౩, వారములు మంచముంబట్టి పిదప కాలుక్రిందఁ బెట్టఁగలిగెను.
ఇట్టి తొందరపాటుగల నాఖరవర్తనములకు మూలమని యజమానుఁడెంచి వాని నాఖరీలోనుం
డి తప్పించెను.

ఇట్లు కూరలు తెచ్చుటలో ఏ, బి, సి, లను ముగ్గురు మూఁడువిధములగు ఫలముల
నొందిరి. ఇంతయేల పాశ్చాత్యులనగ పోర్టుగలు, హాలండు, ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశ
సంఘములవారు తూరుపునకువచ్చి యెట్టిఫలముల నొందుచున్నారో చూడుఁడు.

వివిధజీవుల గతులిట్లు పలుత్రోవలయియుండును. జీవులెంత బీద దశలో నున్న
ను గుణముచేతను, కర్మచేతను, ఇహమందె సంపన్నులు నగుదురు. దరిద్రులునగుదురు.

ఇట్టి స్వగుణ స్వకర్మఫలములచేతనే కలిమిలేములు, సుఖదుఃఖములు తటస్థమగును.
వానితోడనే పుణ్యపాపము లతిశయించును. వానితోడనే క్రమంబుగ నుత్తమాధమ జ
న్మంబులు చేకురును. బీదవానికి దానధర్మములు పరోపకారములు సలుపుటకు ధనములేక
సావకాశము లేదన వలదు. దారింబోవుచుండ నొక గ్రుడ్డివాఁడసహాయుఁడై
కఱ్ఱతో తడుముకొని పోవుచు దారిఁ జూపుఁడయ్యా యని యడుగు నపుడు
వానికి దారిచూపి గమ్యస్థానమున ప్రవేశపెట్టుట తప్పుడుదారిపట్టి నప్పుడు కా

-టపారులకు సరియైన త్రోవజూపుట దుఃఖపీడితులకు, జనులకు కర్తవ్యములో చనివారికి, సద్బోధనలచేత నుపశమనము గలుగజేయుట, తెలివి తక్కువతో పనులు సలుపు వారికి, కష్టము, నష్టము, హానిలేకుండ నుద్బోధించుట సోమరితనముచేత పేదవడినవారికి బ్రతుకు తెరవులుజూపుట. నిర్వ్యాపారులకు వ్యాపారము గల్పించుట మొదలగు సత్కార్యములు త్యాగమునఁజేరుచున్నవి. ఇట్టిపనులుజేయువారును త్యాగులే. త్యాగమునకు ధనమొకసాధనమైనను ధనమే ముఖ్యాధారముకాదు తనకాలము, తనదేహము, మనోబలములు, తన యవ్వనము, తనయుపదేశములు, సలహాలు, తనకన్నులు, కాలుచేతులు, తనమాటలు, తనకేకలు, తనకూకలు, సైగలు మహోపకారములగు త్యాగసాధనములగును. ఒకప్పుడు చెడ్డపనియుగూడ వివేకముతోను, జ్ఞానముతోను నెరవేర్పబడు నపుడు ప్రాణదానమునకు సాధనమగును.

ఈవిషయమై యొకకథకలదు:—ఇది ఛేంబర్సు మోరల్ క్లాసు పుస్తకములో నొక కథాసంగ్రహము:—

ఒకానొక గొప్ప చిత్రకారకుఁడొక దివ్యమందిరములోనున్న లోపలి భాగమును మస్తాబుచేయుటలో దానిఘనసందు పరిశీలించుటకై వెనుకవెనుకకు నడచి దానిం జూచుచుఁబోవుచుండెను. ఆమందిరముయొక్క (Terrace) డాబాకు కటకటాలు లేమింజేసి యాచిత్రకారుఁడు ఇంకొక అడుగు వెనుకకువేసిన క్రిందికి రాలిపడి చనిపోవునంత చేరువలోనికివచ్చెను. ఆశిల్పి దృష్టియాతఁడు చిత్రించిన ప్రతిమమీఁదనె నిలిచియుండెను. రెప్పపాటులేక తదేకదృష్టితో నతఁడుగనువాఁడు ఇఁకనొక అంగలో మృత్యునోటఁబడవలసినదె. ఇట్టి దుర్మరణమును వీక్షించి యుపాయాంతరము తోఁచక యాశిల్పిచెంతనున్న యాతనిసేవకుఁడు చిక్కని మంతెనురంగును ఆచిత్తరువుమీఁద విసిరివేయఁగ దానిరూపుచెడి వానిలక్ష్యము విఫలతనొందించెను. ఛటాలున కోపావేశుఁడై ముందున్న యానౌకరుం గొట్టుటకు తిరిగెను.

దీనికి హేతువు విచారింపఁదగిన శాంతస్వాంతుఁడయి హేతువు తెలిసినప్పుడు తనయకాలమరణమును దప్పించిన యాశాఖయను తన ప్రాణదాతగ తెలిసెను. ఆసేవకుని తెలివితేటలు, అతనియుపకారము ఇంతింతయని యెన్న తరముగాదు.

ఇందుచేతనే అనిష్టానిష్టకష్టములు తటస్థించునప్పుడు సాధువులు, భక్తులు, జ్ఞానులు, వానినట్లుగఁ దలంపరు. ఒకయనిష్ట మొదవునప్పుడు దానిని దురదృష్టచిహ్నముగ గణింపరు. దానికంటె శతమడుంగుల యనిష్టము దప్పించుటకయి యప్పటికిఁ దటస్థించిన సాధనాంతరముగ దానిం భావింతురు. "యద్భావం తద్భవతి" యను వచనముప్రకారము ప్రతిసంగతి మేలేయని తలంచువానికి మేలె నేకుడును. ఇందుకు లక్షణము:—

'శ్లో॥ యాదృశీభావనా యత్ర సిద్ధిర్భవతి తాదృశీ'

కొందఱు 'ధర్మమేజయము' 'కొంచమునందు కెల్ల గోడువుగాదు' అను వాక్యములయందలి రహస్యమెఱింగిన ఘటికులు స్వార్థపరిత్యాగమునకు వెనుకదీయరు. ఒక నూతనపాఠశాలోపాధ్యాయునికి మంచిపేరు రాకపోవుటకు చింతించి కర్తవ్యాంశము స్ఫురింపక తన స్నేహితుండగు నొక వృద్ధునికి సలహానిమిత్తమై జాబువ్రాసి పంపెను. ఆ వృద్ధుండు పాలనాశక్తియందును లోకానుభవమునందును ప్రవీణుడుగాన.

"The less you claim The more you will have"

ఎంతతక్కువకోరిన నంతయెక్కువ సుఫలంబులు చేకురు ననియుండెను

అను మంత్రోపదేశముంజేసి ప్రత్యుత్తరముంబంపెను. దాని యర్థముగ్రహించి యా-యుపాధ్యాయుఁడు కృతకృత్యుండాయెను.

ఇందుకే నొక దృష్టాంతరము:—

రోంసామ్రాజ్య మహాయుగములో ఆస్ట్రియన్ మొదలగు ఘటికులు రాజ్యాధికారము వహించినప్రభు పాత హెంజస్ట్రీటగు ప్లాంకస్సును పట్టుకొని చంపుటకు ఉత్తరువులు పాదరకాగా నాతడు పరారియయ్యెను. అతని బానిసనౌకర్లను రాజభటులుపట్టి నీయొడయుండెచ్చటనుండునో చెప్పకున్న పట్టిపల్లార్చెదమని వెతలబెట్టుచుండిరి. అట్లు బాధించినను తమ యజమానుడు దాగియుండు తావుం జెప్పమనిరి. మరింతవంతలబెట్టుచె రింగి యావిశ్వాసపాత్రులగు తనపాతనౌకర్లం గోలుపోవుటకంటె తానెసమయుట సముచితమని కృతనిశ్చయుండై తనయున్నెలవుంచి వెడలివచ్చి తనగులాముల చిత్రవధను దప్పించుటకై వారిపైంబడు దొరతనమువారి కత్తినరుకులకు నడ్డంబాయెను. ఆహా! ఏమీయింత ప్రభుసేవకపరస్పరప్రేమ విశ్వాసాభిలాష !!! కనుడు చదువరులారా!

"స్వదత్తాద్విగుణంపుణ్యంపరదత్తానుపాలనం"

అను మహావచన ప్రకారమాప్లాంకస్ రొటిక్ యౌదార్యమునకు విరోధి యధికార బృందము కడిగి వైషమ్యము త్యజించి యాసేవకుల యాపన్నివారణచేయుట యేగాక యాప్లాంకస్సును పైతము మన్నించిరి. (ఛేం. హె. క్లా. బుక్కు). ఈకథ స్వార్థపరిత్యాగమునకేగాక ప్రభుసేవకా పరస్పరానురాగమునకుంగూడ దృష్టాంతమై విలసిల్లును.

ఇట్లు త్యాగము, స్వార్థపరిత్యాగము జగత్త్రయమందును విలసిల్లుచు నిహమునందేగాక పరమునందును ద్విగుణ త్రిగుణముగను కోటిగుణముగను ప్రకాశించును. ఈ విషయమున ద్వాపరమందు శ్రీకృష్ణభగవానులు తనకు నొకదళముగాని పుష్పముగాని ఫలముగాని యుదకముగాని భక్తితో సమర్పించినయెడల ప్రీతితో నారగింతు ననిరి.

శ్లో॥ పత్రం పుష్పం ఫలం తోయం । యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత । మశ్నామి ప్రియతాత్మన.

ఇందుకు నిదర్శనముగ త్రేతాయుగమందు భగవంతుడు శ్రీరామ రూపము దాల్చినపుడు శబరియను వనచరస్త్రీ శ్రీరామునకు వనవాసములో నొకదినము పండ్లను

శత్రుడు వన్యములగు ఫలాదులు రుచియుండునో యని భయముచేత తాను రుచిచూచి పరీక్షించిన ఫలాదులనే యిచ్చి భక్తిచే సేవించెను. ఇట్లు ప్రేమాతిశయపూర్వక త్యాగమువలన శబరికి ముక్తి కలిగెను.

త్యాగమునకు ప్రేమయేగాని వస్తువువిలువ దేశకాలములు మొదలగు సంగతులతో ప్రసక్తి లేదనుటకు దృష్టాంతరము:— పారసీక రాజొకడు దేశసంచారము చేయుచుండగ నకస్మాత్తుగ దర్శించిన యొకపల్లెటూరివాడు సంభ్రమముతోను భక్తితోను తనరాజునకు చెంతనున్న యేటి ప్రవాహోదకము దోసిటతెచ్చి త్రాగుడని యిడెను. ఆ కానుక యొక్క విరసత్వమునకు చిరునగవునవ్వి తనకృతజ్ఞతను సూచింపుచూ, రాజు అదియును నొకవిధమైన గౌరవమునె బోధించుననెను. అరయగ చూపులకు పల్లెటూరువాడు అయినప్పటికిని వానిమనస్సు పెద్దఘనమని మనస్సున యుండవలెను.

వేయేల బెంజమిన్ ఫ్రాంక్లిం క్రొవ్వువత్తుల వర్తకుని కొడుకు, వానిస్వయంకృషిచేతను స్వసహాయముచేతను చిట్టచివరకు అమెరికాలోని తన బోస్టన్ ప్రభువుయొక్క రాజ్యమునకును ఫ్రాన్సురాజ్యమునకును రాయబారియై కీర్తిశేషుడాయెను.

మఱియొక పదియేండ్లవాడు క్లార్కు అనువాడు క్వీన్సుకవుంటీలో బెంచి మేజస్ట్రేటు కోర్టువారితాలూకు బెంచికి చిత్రికసుల్లతో పలుపదిమారులు తోముచుండెను. ఏమి యిట్లు బాధ స్తముగా పట్టినది పట్టుచున్నావని యడిగితే యీ సీటుమీద మెక్లార్కు గారు మేజస్ట్రేటై అధిష్టించి అధికారము చెలాయించే రోజులలో నాయనకు నీసీటు వత్తుదా? కాబట్టి యిప్పుడె చక్కగా సాఫ్ చేయుచున్నాననగా విన్నవారందరు హేళనచేసి నవ్వసాగిరి. కాలక్రమమునయాతని శ్రద్ధ, పాటు, యోగ్యత, మర్యాద, దయాంతఃకరణమువలన ధనికుడై స్వతంత్రుడాయెను. అతని సౌభాగ్యప్రవర్తన, ఐశ్వర్యము, యా కౌంటివిఖ్యాతకార్ప్సుని మేజిస్ట్రేటుపని చేయుయోగము నిచ్చెను. కాబట్టి సంపదలను సౌఖ్యములను కోరువారికి సాధనములు ఈ కాలునేతులే, యీ మనస్సే, యీ నోరే, సంకల్ప

గోరువారికిని సాధనములు తెలిసికొనుటకే, యీ మనస్సు, యీ వాక్కు. చదువరు లారా! పైసంబాయిపిని బాగుగచిత్తగింపుడు. బుద్ధిని చక్కబరచుకొని మనోవాక్కాయములను చక్కగనడుప శక్తిగలవారైనయెడల వారికి మంచినైజము (good turn of mind) మగును, సత్కార్య్త లవశ్యము, సంపదలుసిద్ధించును, ఉపకారధురీణులగుదురు మంచిజన్మలు సిద్ధించును, మంచిగతులు ప్రాప్తించును. ఇవియే పైప్రశ్నలకు నుత్తర ములు.

త్యాగము గొప్పగుణమని యార్యులు వర్ణించినందుకు గ్రంథాంతరములు- ఆధారములు.

1. నకర్మణా, నప్రజయా, ధనేన, త్యాగేనైకేనా మృతత్వమానశుః॥ కైవల్యో పనిషత్తు కర్మవలనగాదు, సంతానమువలనగాదు, ధనమువలనగాదు త్యాగమువలననె మోక్ష ముచేకురును.

2. నగాయత్ర్యాః పరంమంత్రం నమాతుః పరదేవతా।
నాన్నోదకసమందానం నాతిథేర్ద్వాదశీవ్రతం॥

3. అన్నస్యక్షుధితంపాత్రం

4. గోభిర్విప్రైశ్చవేదైశ్చ సతీభిస్సత్యవాదిభిః।
అలుబ్ధైర్దానశీలశ్చ సప్తభిర్ధార్యతేమహీ॥

5. తేలంబాతిననవ్వుల పాలవుధనమొండెముచ్చపాలవునరణీ।
పాలునిపాలోగాభున వాలాయముజుసువ బుదుకవలయుధనంబున్॥

6. ఉపకృతికానకభోగములకొప్పవియుత్త్యాగికర్మి ... ... 8త్త్మ

జనితాభావనతాచ యస్తు విద్యాంప్రియచ్ఛతి।
అన్నదాతాభయత్రాతా పంచైతేపితర స్తథా॥
స్నానతర్పణసంధ్యా హోమజప తేకిం తేనదానంవినా॥
శతేషుజాయతే శూర సహస్రేషు చ పండితః।
వక్తా శతసహస్రేషు దాతాజాయేతవానవా॥
ఇంద్రియాణాంజయేచ్ఛూరః ధర్మంచరతి పండితః।
సత్యవాదీభవేద్వక్తా దాతాభూతహితేరతః॥

క. కలిమిగలలోభికన్నను విలసదముగ పేద మేలు వితరణియైతే।
చలమైన మేలుగాదా కులనిధియగు లోభికన్న గుహ్వలచన్నా॥

తే॥ గీ॥ జ్ఞానపథము దప్పకయు ధనమును గూర్ప
వలయుఁ గూర్చిన యర్థంబు పాత్రమెఱిఁగి
యిడఁగవలయును దానము గుడఁపవలయు
దాక్షిణ్యమునకు లక్ష్మి మదియు నోవ॥

చల్లియుండియు పైరణసేయునతఁడు
పేదపడియును నర్థికిఁ బ్రియముతోడఁ
దనకుగలభంగి నిచ్చునతండు పుణ్య
పురుషులని చెప్పి రార్యులు బుధవరేణ్య॥

జగత్తునకు కర్త సూర్యుఁడు. అతండు సర్వభూతములకు వేడి వెలుంగుల నిచ్చు ను. కాబట్టి "వేడివెలుంగుల కెల్ల దాత" ని పేరు. దరిద్రులకు పిల్చి అడిగమాచిన తిరిగి ధనధాన్యములనిచ్చి సమస్తజీవులకు సదకదానము చేయును. అతండు యుద్ధ మందు మడమత్రిప్పక చనిపోవు రణశూరుల వీరస్వర్గమునకు తోడ్కొనిపోవును కాబట్టి

“ పారసీగ్లడు మెతుకాండ్రు పోవువారి ” యనియు జగముచుట్టము అనియు పేర్కొన బడును.

లోభి కూటికి గుడ్డకు దూరుడై ధనమును వదలక దాచిపెట్టును. తుదకు ధనము ను వదలలేక ధనతృష్ణాకనోదకమును పానముచేసి చచ్చును. అట్టి లోభి ధనము రాజు పాలో, దొంగపాలో, దాయలపాలో, న్యాయవాదులపాలో, కాగా వాడు యిహ మందు నిందలపాలును, పరమందు నరకములపాలు నగును.

ఇక దాతయొక్క విత్తము ‘ త్యాగ భోగాయ విత్తం ’ అన్నటుల పరులకు స్వేచ్ఛగా త్యాగముచేసి తానుభుజించుటచేత యిహమందుకీర్తియును, పరమందు సాలోక్యాది పరసుఖము నందును. ఇందుకు పద్యం;—

క. ఇచ్చిచనునర్థమెల్లను విచ్చలవిడిగాఁ బలోభివితరణిగాడే।
చచ్చియువిడువండర్థం బిచ్చునవుగఁ గాకలోభియాపోకాడో॥

ఏది యెట్లయినను త్యాగపదార్థమీ దృశ్యమాన ప్రపంచములో స్వయంప్రకాశ మానమైనది. సర్వలోకాంగ రక్షకుండని యార్యులును, ప్రావిడెన్సు (Providence) అని పశ్చాత్యులును ఈశ్వరునిగూర్చి చెప్పుదురు. కాబట్టి త్యాగులకు ఈశ్వరుడెపూర్ణత్యాగియని తేలినది. ఇట్టిదేవాంశయను త్యాగగుణముగల తనభక్తులకు వారివారి పాత్రతలంబట్టి కొందఱికి సాలోక్యము, కొందఱికి సామీప్యము, కొందఱికి సారూప్యము, మఱికొం దఱికి సాయుజ్యము మొదలగు వివిధసుగుణముక్తులను ఈశ్వరుడిచ్చుచున్నాడు ఇందుచేత నె ఈశ్వరునికి “ త్యాగరాజ ” “ వరదరాజ ” నిపేర్లు.

ఆరోగ్యంభాస్కరాదిచ్ఛేత్। మోక్షమిచ్ఛేజ్జనార్దనః॥

అన్నట్లు యిట్టి త్యాగములకు ప్రభుండు సర్వేశ్వరుండు, ఇట్టి ఈశ్వరుని దక్షిణ యిండ్యాదేశమున త్యాగరాజేశ్వరుఁడందురు. ఆపేరుగల దేవునికి దక్షిణ యిండ్యాలో బాహ్యపూజలు, అర్చనలు గావింతురు. ఈదేవునిపేరట నచ్చుటికి భక్తులు త్యాగయ్య, త్యాగరాజు, త్యాగరాజమొదలి, త్యాగరాజయ్యరు, త్యాగరాజసెట్టి మొదలగు పేర్లను వాడుచున్నారు.

ఇది పూర్వభాగము.

ఉత్తరభాగము (సూక్ష్మత్యాగము.)

వేదాంతశాస్త్రము ప్రప్రథమమున నుపనిషత్తులలోను ఇటీవల భగవద్గీతలలోను సూత్రములలోను కడపట కలియుగమునందు పండిత పామరులకును స్త్రీలకును తెలియు నటుల నాంధ్రభాషలో గద్య పద్యాత్మక గ్రంథరూపముగను వ్యాపించుచున్నది.

తేజోఖండోపనిషత్తునం "దుపరతియోగము" ప్రతిపాదితమైయున్నది. ఉపరతి యోగమునకు లక్షణము:—

మనసేంద్రియములను లోఁబరచుకొన్న పుణ్యపురుషుఁడు సూర్యుఁడు సమస్త జలమును పీల్చునట్లును, దవానలము అడవిని దహించురీతిని బడబానలము సముద్రోదకమును మింగుపగిదిని అవిద్యోపాధిగతమయిన త్రిగుణములనుజ్ఞానాగ్నిచేత బలించితనకంటెనితరము లేనివాఁడయిస్వయంప్రకాశ బ్రహ్మజ్ఞాన స్వరూపుఁడై యుండును. ఈ యవస్థయె యుపరతి యనఁబడును.

ఉపరతియోగసాధనములు.

ఈయోగము లభించుటకు తేజోఖండోపనిషత్తునందు పదునైదు యోగాంగములు సాధనములుగనున్నవి. అవెవ్వియనగా:—

శ్లో॥ యమోహినియమస్త్యాగో మౌనందేశశ్చకాలతః।
ఆసనంమూలబంధంచ దేహసామ్యంచదృక్స్థితిః।
ప్రాణసంయమనంచైవ ప్రత్యాహారశ్చధారణా।
ఆత్మధ్యానస్సమాధిశ్చ ప్రోక్తాన్యంగానివైక్రమాత్।
సర్వంబ్రహ్మేతివిజ్ఞానా దింద్రియగ్రామసంయమః॥

1 యమము, 2 నియమము, 3 త్యాగము, 4 మౌనము, 5 ఏకాంతదేశము, 6 కాలము, 7 ఆసనము, 8 మూలబంధము, 9 దేహసామ్యము, 10 దృక్స్థితి, 11 ప్రాణాయామము, 12 ప్రత్యాహారము, 13 ధ్యానము, 14 ధారణ, 15 సమాధి.

ప్రస్తుతవిషయమగు సూక్ష్మత్యాగము పై 15 అంగములలో మూఁడవది. ఇందుకు నిర్వచనము:—

శ్లో॥ త్యాగః ప్రపంచరూపస్య సచ్చిదాత్మావలోకనాత్।
త్యాగోహిమహతాంపూజ్య సద్యోమోక్షప్రదాయకః।
యస్మాద్వాచోనివర్తంతే అప్రాప్యమనసాసహ॥
తేజోబిందూపనిషత్తులోనిది.

ఈశ్లోకము సంస్కృతముగాన ఇందలి సారాంశ మీ దిగువన నాంధ్రభాషలో తేటగ వివరింపఁబడును.

సూక్ష్మత్యాగ నిర్వచనము.

సూక్ష్మత్యాగమనఁగ జన్మపరంపరలేక పునరావృత్తిరహిత శాశ్వతబ్రహ్మ పదవి కి సాధనము:— మఱియును:—కూటస్థస్వరూపుఁడై ప్రకాశించుతనకు వేరయిన స్థూల సూక్ష్మ కారణములగు దేహత్రియమును, వీనిలో నంతర్భాగములు పదునాల్గింద్రియములను, ఇతరములగు నంతర్బాహ్యాదృశ్యములయొక్క సమూహము యావత్తు నపేక్షింపక అనగా 'తాను తనవి' యను నభిమానముంచక వానినన్నిటిని వదలుటలేక త్యజించుటసూక్ష్మత్యాగము. సూక్ష్మదేహములను త్యజించుటచేత సూక్ష్మత్యాగమని చెప్పనగు. దీనికి పద్యము— (సీతారామాంజనేయ సంవాదము)

తే॥ ప్రత్యగాత్మస్వరూపుఁడై బరగుతనకు।
నన్యమైనట్టి దేహేంద్రియాదిదృశ్య

వితతియంతయు త్రోల్లక విడుచుటరయః।
త్యాగమనబొల్చు నిది రాజయోగతిలక॥

తాత్పర్యము పైనవివరించినదే. ఈత్యాగముయొక్క మహాఫలమునుబట్టి ఈపద్యమునకు ప్రతిపదార్థటీకవ్రాసియున్న బ్రి॥ శ్రీ॥ పా॥ వాగీశ్వరశాస్త్రిగారును, టీకాతాత్పర్యమురచించిన బ్రి॥ వే॥ గురులింగశాస్త్రిగారును యీనూత్నత్యాగమును త్యాగయోగమనిరి. ఇదిసర్వవిధములయిన త్యాగములలోను శ్రేష్ఠమయినదియు, పరిణామాన మయినదియుఁ గాన త్యాగరాజయోగమని పేరందుచున్నది. దీనికి సరితూగని స్థూలత్యాగములు సాలోక్య సారూప్యాది సగుణముక్తిప్రదము లయ్యుండగ నిది విదేహకైవల్యముక్తినిచ్చును. విదేహకైవల్యముక్తియనఁగ పునరావృత్తిరహిత శాశ్వతాఖండాద్వయపరబ్రహ్మానందప్రాప్తము. కాఁబట్టి 'త్యాగరాజయోగము'ను త్యాగరాజయోగవైభవ మని శ్లాఘింతురు.

త్యాగరాజమువలనపరిశుద్ధాత్మస్వరూపుడయిన తనకు దేహేంద్రియాది దృశ్యవితతి వదలినది. ఇట్టి వితతియే యవిద్యాపాశమనియు, లేక పాశమనియు, మాయామయ వ్యాప్తరూపమనియు, యోగులందురు. కాబట్టి యీత్యాగరాజయోగ వైభవమునకు పాశముక్తయోగ మనియుం గూడ తాత్పర్యము.

నిర్గుణబ్రహ్మ మానసపూజావిధానమం దాది శంకరాచార్యులవారు:—

'శ్లో॥ జీవశ్శివోశివోజీవస్సజీవః కేవలశ్శివః।
పాశబద్ధోగతో జీవో పాశముక్త స్సదాశివః॥ దీనితాత్పర్యమేమనఁగ:—

జీవుడేశివుడు, శివుడేజీవుడు. అవిద్యాపాశముచేత బంధింపబడినయెడల మలినజీవుఁడు. పాశమునుండి విడువఁబడెనేని సాక్షాత్సదాశివుఁడు. ఇందువలన పాశముక్తుఁడు సదాశివుఁడని సారాంశము తెలిసినది. అనగా పాశముక్తయోగము సదాశివయోగముగ సిద్ధించినది.

అయితే యిట్టి పాశముక్తయోగము త్యాగరాజయోగవైభవముగా రుజువయినది గనుక (క్షేత్రగణిత ప్రథమప్రత్యక్ష ప్రమాణప్రకారము) త్యాగరాజయోగవైభవము 'సదాశివమ్' అయినది.

ఇకను "సదాశివమ్" అను పదార్థతత్వమునుగూడ విచారింతము.

"శివం"=అనగ మంగళస్వరూపము=ఆనందస్వరూపము. "సదాశివం"=నిత్యానందము=శాశ్వతాఖండాద్వయ పరబ్రహ్మానంద ప్రకాశము.

ఇటుపిమ్మట "త్యాగరాజయోగవైభవమ్" శివశక్త్యాది సకల తత్వస్వరూప ప్రకాశ మెట్లయినదో విచారణాంశము:—

మంత్రశాస్త్రవేత్తలు "వసుధాదిశివాంతం" అనిగాని "శివాది వసుధాంతం" గాని ముప్పదియారుతత్వములునిర్ణయించిరి. వీటిపైతత్వము సదాశివతత్వమని స్ఫురించును. సదాశివతత్వము వీటికి పరాత్పరమైనందున వారు అను వాదించుశ్లోకము అంతర్నిరంతర నిరింధన మేధమానే మోహాంధకార పరిపంథినిసంవిదగ్నౌ। కస్మించి దద్భుతమరీ చివికాసభూమౌ। విశ్వంజుహోమి వసుధాది శివావసానం. దీనికి నన్వయము (Skeleton or out line):—(అహం) వసుధాది శివావసానం- విశ్వం మోహాంధకార పరిపంథిని సంవిదగ్నౌ జుహోమి. అనగ భూతత్వము మొదలు శివాంతం ముప్పదియారు తత్వములతో నిండియుండు విశ్వమను అజ్ఞానమనుచీకటిని ధ్వంసముచేయు జ్ఞానాగ్నియందు హుతము అహంపద వచ్యుడనైనేను చేయుచున్నాను. ఇట్లు సర్వతత్వాతీతుడగు 'అహంపదార్థ తత్వము' 36 తత్వవికారమగు విశ్వమును తనయందు హుతముచేయుచు సకలతత్వస్వరూపప్రకాశమాయెను. కాగా 'సదాశివం' అను తత్వమునకు సమానము. 'శివశక్త్యాదిసకలతత్వస్వరూపప్రకాశం' అయినది.

అయితే ఇంతకుమునుపు త్యాగరాజయోగవైభవము అనేది 'సదాశివం' అయ్యెనని రుజువాయెను.

కాబట్టి క్షేత్రగణిత ప్రథమ ప్రత్యక్ష ప్రమాణమునుబట్టి 'త్యాగరాజయోగవైభవమునకు' 'శివశక్త్యాది సకలతత్వస్వరూపప్రకాశం' సమానము.

యోగశాస్త్రవేత్తయు మంత్రశాస్త్రవేత్తయు సంగీతసాహిత్య నిధియునగు దాక్షిణాత్యుడు దీక్షితులను మహాపురుషుడు శ్రీరంగమునకు నొక కృతియందు త్యాగరాజయోగవైభవమును వర్ణించి భజించెను.

రాగము- ఆనందభైరవి- తాళము- రూపకము.

పల్లవి- త్యాగరాజయోగవైభవం- సదాశ్రయామి
త్యాగరాజయోగవైభవం- సదాశివం॥ త్యా॥ వై॥ సదా॥

అ-ప- అగరాజయోగవైభవం- రాజయోగవైభవం-
యోగవైభవం- వైభవం- భవం- వం॥ త్యా॥

చ- నాగరాజవినుతపదం- నాదబిందుకళాస్పదం-
యోగిరాజవిదితపదం- యుగపద్భోగమోక్షప్రదం-
యోగరూఢనామరూప విశ్వసృష్ట్యాదికారణం-
యుగపరిచ్ఛిన్న [illegible] ఘటికాద్వారణం-

శ్రీగురుగుహగురుం- సచ్చిదానంద భైరవీశం-
శివశక్త్యాది సకలతత్వస్వరూపప్రకాశం- స్వప్రకాశం-
స్వరూపప్రకాశం- తత్వస్వరూపప్రకాశం-
శివశక్త్యాది సకలతత్వస్వరూప ప్రకాశం- త్యా॥

ఇచ్చటఁ జెప్పఁబడ్డ దీక్షితులవారి త్యాగరాజనామము బ్రహ్మానంద స్వామిగ నెంచి మఱియొకకృతియందు గురుగుహరూపమును దీనిని మనఃపూర్తిగ

మఱియును దేహేంద్రియాది ద్వైతవితతి బాగు నీసంసారదుఃఖమునకు మాయామయమహాత్తాపము ప్రతిపదమనియు అట్టి తాపమును త్యజించుట త్యాగరాజయోగ మనియు మానవజన్మము తటస్థించఁగ పరబ్రహ్మమునందు నిరతిశయసుఖము పొందు మనియు సత్వగుణోపాధితోఁ గూడి సగుణబ్రహ్మము సదాశివసర్వమనియును బ్రహ్మను పాధిగత్వమునొందిన జీవోద్భవ మనియు, తత్ త్వం అనియు, తామస యినపుడు విశ్వవైభవమనియు, తారకేశ్వరమనియు, ఆనందభైరవమనియు శ్రీగురుపాదమునకుమ్రొక్కి, గురునామస్మరణముఁజేసి మోహమను అంధకారమును జయించి గురుపాదమే తదేకశరణమని గురుగుహరూపమగు బ్రహ్మమునుభజియింపుమనియు ప్రబోధించిరి. ఇందుకై యా దీక్షితులవారి స్వరచితమగు సంగీతకృతి:—

రాగము- ఆనందభైరవి- తాళము- రూపకము.

పల్లవి- మనసాగురుగుహ రూపం భజరే-
మాయామయహృత్తాపం త్యజరే- మ-రే॥

అనుపల్లవి-మానవజన్మని సంప్రాప్తేసతి పరమాత్మని-
నిరతిశయసుఖం వ్రజరే। మ॥

చ॥ సత్వగుణోపాధి సహితసదాశివం।
స్వావిద్యాస్సమేత జీవోద్భవం।
తత్త్వంతామసయుత విశ్వవైభవం।
తారకేశ్వరమానంద భైరవం॥
నత్వాశ్రీగురుచరణం ఇత్వానామస్మరణం।
జిత్వామోహాంధకరణం మత్వాతదేకశరణం॥

ఇట్లు
బుధజనవిధేయుడు,
పెద్దాడ చిట్టిరామయ్య.



ఈక్రిందిసంతకము గలవారి చిరినామా (Address)కు వ్రాయువారికి నీదిగువ జాబితా తహాప్పాలు పుస్తకములు లభించును.

ముప్పదియిద్దరు మంత్రులచరితము ప్రతి 1కి వెల 0—4—0

ఇదినాచేత సంపాదించబడి రాజమంద్రికాలేజి పాతపండితులు బ్ర. శ్రీ. క. శివశంకరశాస్త్రిగారు, మహామహోపాధ్యాయ బ్ర. శ్రీ. కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు కాకినాడ కాలేజి మిషన్ హైస్కూళ్ల తెలుగు పండితులు మొదలగు వారియోగ్యతా పత్రికలనొందినది.

శాంతంభూషణం ప్రతి 1కి 0—1—0 ఇదినాచేత రచింపబడినది. ఈవిషయముంగూడయోగ్యతా పత్రికలుసదరు క. శివశంకరశాస్త్రి గారు మొదలగువారినుండి వచ్చియున్నవి.

తెనుగు, ఇంగ్లీషుదీపిక— మొదటిపాఠ పుస్తకము చిన్న బాలురకు ప్రథమ విద్యార్థులకు నత్యంతోపయోగకరము. ప్రతి 1కి వెల 0—4—0.

డిటో రెండవపాఠపుస్తకము ప్రతి 1కి 0—4—0

త్యాగరాజయోగవైభవము ప్రతి 1కి వెల 0—3—0

పలయువారు వి. పి. ఖర్చులుంగూడ భరింపవలెను.

పెద్దాడ చిట్టిరామయ్య,

పిఠాపురం సంస్థాన పెన్షనరు.

పవరుపేట—యేలూరు కృష్ణాజిల్లా అనిగాని గుజరాతి వీధి పిఠాపురం—గోదావరిజిల్లా అనిగాని వ్రాయువలెను.

10170